థాయిల్ యస్ ఫిల్టు ఫెబ్రిక్స్
స్కూల్ బుక్స్ రక్షిస్తాకునుండి
సర్వీసు మా ప్రత్యేకత :—
స్పేరుపార్టులు ఎల్లప్పుడు లభించును.
డిస్ట్రిబ్యూటర్సు: పిన్ నం. 498
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
(H. O.) రాజగోపాలాచారి వీధి, విజయవాడ—2
బ్రాంచి : కొత్తపేట — గుంటూరు.

SIMULTANEOUSLY PUBLISHED FROM

ఆంధ్రపత్రిక

Regd. No. H: 506 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 42



విజయవాడ, గురువారం 12-5-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

విజయవాడలో అనేకచోట్ల ఘోరఅగ్నిప్రమాదాలు: 2000ఇళ్లుదగ్ధం

ఒక్కకృష్ణలంకలోనే తిరిగి 1000ఇళ్లు పరశురామప్రీతి: 8మంది దుర్మరణం

అరండల్ పేటలో 600, పెజ్జోనిపేట బాప్టిస్టుపాలెంలో 300ఇళ్లు ధ్వంసం

ఒకేరోజున వరుసగా అనేక ప్రమాదాలు: విద్రోహశక్తుల చర్యేనని ప్రజలలో భీతాహం

విజయవాడ, మే 11:

విజయవాడలో కృష్ణలంక, అరండల్ పేట, పెజ్జోనిపేట, బాప్టిస్టుపాలెం, కార్మికపురం, చుట్టుగుంటలలో యీవేళ సంభవించిన అగ్నిప్రమాదాల్లో రెండువేల ఇళ్లు డాబాలు, మేడలతోసహా దగ్ధమయ్యాయి. నిప్పులు చెరుగుతున్న ఎండలో 11 గంటలవేళ ముందుగా కృష్ణలంకలోని భాస్కరరావుపేటలో నిప్పు అంటుకొన్నది. కృష్ణలంకలో 8 మంది మరణించారు. ఇద్దరి జాడ తెలియడంలేదు.

ఉదయం 11 గంటలకు కృష్ణలంకలోని భాస్కరరావు పేటలో మొదట ఒక ఇంటికి నిప్పు అంటుకొన్నది. ప్రచండవాయువు తోడుకాగా మంటలు దశ దిశలూ వ్యాపించాయి. ఆకాశాన్నంటే మంటలువేడంతో ప్రజలు దడ్డరిల్లారు. భాస్కరరావుపేటలో నివసించే ఒక కుటుంబం [illegible] తుడిచిపెట్టుకు పోయింది. [illegible] ప్రారంభమైన మంట నిముషాలలో వ్యాపించింది. ఇండ్లలోనివారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయటపడ్డారు.

కృష్ణలంకలో నిన్న మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి 415 ఇళ్లు పరశురామప్రీతి అయిన విషయం విదితమే.

ఇవాళ జరిగిన ప్రమాదంవల్ల కృష్ణలంకలోని బందరుగుడిపేట, భవానీపురం, భాస్కరరావు పేట, డ్రయివరు పేట, భవరాంబపురం, శివశంకరంపురంలలో మొత్తం వెయ్యికి పైగా పెంకుటిళ్లు, పూరిండ్లు దగ్ధమయ్యాయి. రెండు రోజులలో సంభవించిన ఈ ప్రమాదాలతో కృష్ణలంకలో దాదాపు సగభాగం శ్మశానంగా మారింది.

నిన్న, నేడు కూడా మంటలను ఆర్పడానికి అగ్నిమాపకదళం జరిపిన కృషి స్వల్పమనే చెప్పవచ్చును. అందుకు కారణం విజయవాడలో అగ్నిమాపక శకటాలు మూడుమాత్రమే వున్నాయి. ప్రమాదంజరిగిన కృష్ణలంక, కృష్ణానదికి, బందరుకాల్వకు మధ్య వున్నది. నదిలోగాని, కాల్వలోగాని నీరు లేనందున మంటలను ఆర్పడం దుర్లభమయింది.

అగ్నిమాపక శకటాలను పంపవలసిందిగా భీమవరం, బందరు, పెనమలూరులకు వర్తమానం పంపినట్టు అగ్నిమాపకదళం అధికారి ఒకరు చెప్పారు.

ఇవాళ ప్రమాదంలో మొత్తం 8 మంది మరణించారు. భాస్కరరావుపేటలో ఒక ఇంటిలోనే 7 గురు మరణించారు. వీరు ఇంటిలోని వగలు బయటకు తెచ్చుకోనేందుకు ప్రయత్నించగా దుర్మరణం పాలయినట్టు తెలుస్తున్నది.

మరణించిన వారిలో అయిదేండ్ల బాలిక, 10 ఏళ్ల బాలుడుకూడ వున్నట్టు తెలిసింది. ఇద్దరి జాడ తెలియలేదు.

డ్రైవర్ పేట, శివశంకరపురం ప్రాంతంలో చాలమంది ఇళ్లలోని సామాన్లు, కాల్వగట్టుకు కృష్ణానది ఇసుక పేటలలోనికి పట్టుకొని వెళ్లి రక్షించుకున్నారు. నేటి ప్రమాదంవల్ల దాదాపు 15 వందల కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు. అసలు నష్టం అంచనా వేయడం అప్పుడే సాధ్యం కాదని అధికారులు అంటున్నారు.

కృష్ణలంక ప్రజలు తమ సామాన్లు, కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఏర్పాట్లు చేసుకొంటున్నారు. కొందరు తమసామాన్లను, అరండల్ పేటలోని బంధువులఇంటికి తీసుకువెళ్లారు. దురదృష్టవశాత్తూ వారు సామాన్లతో అక్కడకు చేరుకుంటుటికి అరండల్ పేటలో నిప్పు అంటుకొని అగ్నిజ్వాలలు ఆకాశాన్నంటాయి.

స్త్రీలు, పిల్లల ఆర్తనాదాలతో కృష్ణలంక మార్మోగిపోయింది. ఒకటి, రెండు కలప ఆడితలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఒక ఆడితలో ట్రాక్టరు తొట్టె అగ్నికి ఆహుతి అయింది. అసలే 117 డిగ్రీలు ఉష్ణోగ్రతతో సతమతమైపోతున్న విజయవాడ పౌరులకు ఈ అగ్ని ప్రమాదాలు అశనిపాత వలె తగిలాయి.

[illegible] అనేది ఇంకా [illegible]

దళం అధికారి ఒకరు అన్నారు.

ఇళ్లుదగ్ధమై జనంవిలిపిస్తోంటే, చోరులు చేతికి దొరికింది స్వాహా చేయడంలో నిమగ్నమయ్యారు. పోలీసులు కావలా కాస్తూనే వున్నారు. దావానలంగా ప్రజ్వరిల్లిన అగ్నిజ్వాలలు కృష్ణలంకలో సగం భాగాన్ని భస్మీపటలం చేశాయి.

మరుచటిరోజు దూరంగా వున్న ఇళ్ళపైనుంచి ఇటుకలు, తాటాకులను విప్పివేయడానికి ప్రయత్నించారు. తాటాకులను తొలగించేలోగానే కొన్ని ఇళ్లకు నిప్పు అంటుకొన్నది. అసలే స్వల్పవ్యయంతో, అధిక వ్యయప్రయాసలతో ఇళ్లు కట్టుకొన్నారు, తిరిగి ఇలు కట్టుకొవడం ఎలా ఎలాగ అని భయాందోళనలు చెందుతున్నారు. కొన్ని ఇళ్లు తడికలకు వట్టిపూసి కట్టినవే. అందుచేత ఈ పేదవర్గాలవారు ముందుగానే

(మిగతా 5 వ పేజీలో)

బాప్టిస్టుపాలెంలో

విజయవాడ, మే 11 : ఇక్కడ ఏలూరు కాలువ ప్రక్కగల బాప్టిస్టుపాలెం, ఇళ్ళపేట నేటి మధ్యాహ్నం రెండుగంటల ప్రాంతంలో అగ్నిప్రమాదానికి గురియై ఒక డాబా, కొన్ని పెంకుటిళ్ళతో సహా సుమారు 300 ఇళ్ళు పరశురామప్రీతి అయినవి.

పడమటివైపున నిప్పు అంటుకొని రెప్పపాటులో మంటలు ఆకాశాని కెగసి, పొగల గ్రమ్ముతూ ప్రచండంగా విజృంభించి ఒక ఇంట నుంచి మరొక ఇంటికి వ్యాపిస్తుంటే స్త్రీలు పిల్లల ఆర్తనాదాలవల్ల ఆ ప్రదేశం

(మిగతా 5 వ పేజీలో)

అరండల్ పేటలో ఏలూరు రోడ్డు కిరువైపులా అగ్నిదేవుని విలయతాండవం

నేటిమధ్యాహ్నం 12—30 గంటలకు విజయవాడ అరండల్ పేటలో ఇటీవలూ బాకిన్ దగ్గర దారుణమైన అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 600 గృహాలు బూడిదపాలయిపోయాయి. కొన్నిమేడలు, డాబాలు, పెంకుటిళ్లు రెండు కలపఆడితలుకూడా దగ్ధమైనాయి. ఈ సందర్భంలో అయిదుగురికి ఒళ్లు కాలిందని చెబుతున్నారు.

మొదట విజయా టాకీసుకు నెనుకభాగంలో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు ఆగ్నేయదిశగా వ్యాపించి ఏలూరురోడ్డుకు దక్షిణంవైపువున్న 150 పాకలు రెండుఆడితలు కొన్ని ఏచారీ దుకాణాలు, బూడిదగా మారిపోయాయి. ఆ తర్వాత రోడ్డు కావలివైపున యిండ్లలో మంటలుచెలరేగాయి. రోడ్డు ప్రక్కనే వున్న రెండుమూడు మేడలు, కొన్ని డాబాలతో సహా 250 గృహాలవరకు రశురామప్రీతి అయినవి.

ఒక లారీల పెద్ద అందులోని పాత లారీలు కూడా మండిపోయాయి.

సామానులను బయటకు చేరవేసుకోడానికి కూడా వ్యవధిలేకపోయిందని, అసలే వడగాడ్పులలో అలమటించిపోతున్న తమ పిల్లాపాపతో ఈ మండుటెండలలో ఎక్కడ తల దాచుకోవాలో తెలియడం లేదని అగ్నిబాధితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న దృశ్యాలు పేట అంతా హృదయవిదారకంగా వున్నాయి.

ఒక అగ్నిమాపక యంత్రం మాత్రం మంటలను అర్పడానికి వచ్చింది. దాని టాంకులోని నీరు పదినిమిషాలలోనే అయిపోవడంతో, దగ్గరలో నీరు కూడా

(మిగతా 5 వ పేజీలో)

విజయవాడలో ఈ నెల 10న, తిరిగి 11 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదాల ఫలితంగా స్మశానంగా మారిన కృష్ణలంకదృశ్యం. ప్రజలు తమ సామానులు కాల్వగట్టుకు తరలించిన దృశ్యంకూడా ఇందులో చూడవచ్చు.

దుగ్గిరాల, నందివెలుగు, పామర్రులలో 700 కు పైగా ఇళ్ళు దగ్ధం

పెనమలూరు హరిజనవాడ పూర్తిగా భస్మీపటలం: ఇప్పటికీ ఇళ్లు, గడ్డివాములు తగులబడుతున్న వైనం

విజయవాడ మే 11 : నిన్నటి రోజు ఒక రోజున విజయవాడ పరిసర ప్రాంతాలలో జరిగిన అగ్ని ప్రమాదాల మూలంగా 2000 యిండ్లకు పైగా బూడిదపాలైనాయి. అనేక గడ్డి వాములు పరశురామప్రీతి అయాయి. సుమారు అరడజనుమంది స్త్రీ పురుషులు అగ్నికి ఆహుతి అయిపోయారు. కొన్ని లక్షల ఆస్తి నష్టంఅయిపోయింది.

కృష్ణలంకలో నిన్న 415 యిండ్లు, పెనమలూరులో 825 యిండ్లు, పామర్రులో 300 యిండ్లు, దుగ్గిరాలలో 200 యిండ్లు, నందివెలుగులో 200 యిళ్లు అగ్నిహోత్రునికి ఆహుతి అయిపోయాయి. ఇంతటి ఘోర సంఘటనలు తమ జీవితంలో ఎప్పుడు చూడలేదని చాలామంది ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు. ఎవరో కావాలని చేసిందేనని కాఫీ హోటళ్ళలోను, బస్సులలోను చెప్పుకుంటున్నారు.

పెనమలూరులో హరిజనవాడ మొత్తం దగ్ధమైపోయింది. అక్కడ 750 యిండ్లు నుచ్చుకొక్కటైనా కనిపించలేదు. కాలి కుమిలిపోయిన గోడలుమాత్రం దిష్టిబొమ్మల వలె నిలిచివున్నాయి. పెంకుటిభవంతులు 75 యిండ్లు తగలబడిపోయాయి. విద్యుచ్ఛక్తి తీగెలకు మంటలు అంటుకొన్న కారణంగా తీగెలు కరిగిపోయి కూలిపోయాయి.

పెనమలూరులో మొట్టమొదట అంటుకున్నది శ్రీ వెలివల భూపయ్య గడివాము. అక్కడనుండి రెండు వైపులకు అంటుగా చిన

(మిగతా 5 వ పేజీలో)



విజయవాడలో [illegible] అగ్నిప్రమాదంలో ఆకాశాన్ని అంటిన అగ్నిజ్వాలలు

రాష్ట్ర శాసనమండలి భవనంలో అగ్ని ప్రమాదం: ఆరు ఎయిర్ కండిషన్ ప్లాంట్లు దగ్ధం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 11 :

నేటివుదయం 9-15 గంటలకు శాసనమండలి భవనాలకు అగ్నిప్రమాదం సంభవించింది. ఆరు ఎయిర్ కండిషన్ ప్లాంట్లు నాశనమయ్యాయి.

నాశనమైన ఆరు ఎయిర్ కండిషన్ ప్లాంటు ఖరీదు రెండు లక్షల రూపాయలు అంచనా వేశారు. విద్యుచ్ఛక్తి సరిగా పని చేయకపోవటమే యీ ప్రమాదానికి కారణమని తెలుస్తున్నది.

అగ్నిప్రమాదం జరుగుతున్నప్పుడు సమగ్ర ధర్మాదాయబిల్లుపై ఏర్పడిన సెలక్టు కమిటీ సమావేశం జరుగుతున్నది. ఉదయం 8 గంటలకు యీ సమావేశం మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతన జరుగుతున్నది. అగ్నిప్రమాదం కారణంగా యీ సమావేశం వాయిదాపడింది. సమావేశంలో పాల్గొంటున్న సభ్యులకు మొదట్లో రబ్బరు తగులబడిన వాసన కల్గింది. అయితే అవతల ఏమి జరుగుతోందో తెలియనందున వారు చర్చ ఆపలేదు. కొద్దినిముషాల తరువాత సభ్యులలో ఒకరైన శ్రీ రామచంద్రారెడ్డి వాసన వస్తే గిట్టి బయటికొచ్చి భవనంలోని చివరి అంతస్తులో మంటలు రావటం చూసి, సభ్యులకు తెలిపారు.

హాలులోగల పొగను అంతా చెక్కు చెదరకుండా వున్నది. పొగలోపలికి చొచ్చుకొని రావటంచేత సిబ్బంది కొందరు తలుపులు ఛేదించుకొని బయటకు రావలసి వచ్చింది.

తొమ్మిదిన్నరకు అగ్నిమాపకదళాలు వచ్చాయి. ఒంటిగంటదాకా మంటలు చల్లారలేదు. రెండు గంటలలో మంటలను అదుపులోకి తెచ్చారు.

దరుల్‌సలామ్, గౌలిగూడ, సనత్‌నగర్‌ల నుండి అగ్నిమాపక శకటాలు, నీటిపీపాలు అగ్నిప్రమాదం జరిగినచోటికి వచ్చాయి. నిప్పును ఆర్పటంకోసం 50 వేల గ్యాలన్ల నీటిని కొట్టారు. అగ్నిమాపక కార్యక్రమాలు అసిస్టెంటు డైరెక్టరు శ్రీ సయ్యద్ హసన్ ఆధ్వర్యంలో జరిగాయి.

1937 లో 15 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మింపబడిన యీ భవనం ఇప్పుడు 50 లక్షల రూపాయల ఖరీదు చేస్తుందని అంచనా.

అగ్నిప్రమాదం సంభవించిన చోటకు ప్రభావ కార్యదర్శి శ్రీ అనంతరామన్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ నంబియార్, శాసన సభల కార్యదర్శి శ్రీ చౌదరి మొదలైన అధికారులు వెళ్ళారు.

సెలెక్టుకమిటీ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా పడింది.

కొత్తపల్లిగ్రామంలో అగ్ని ప్రమాదం

ఒకవ్యక్తి దుర్మరణం 13ఇళ్లు పరశు

మూజీపిడు, మే 11 [illegible] మైళ్ళలో గల కొత్తపల్లి మధ్యాహ్నం అగ్నిప్రమాదం పూరిళ్లు, 6 పెంకుటిళ్ళు [illegible] దగ్ధమయినవి. 6 గడ్డివాములు బస్తాల వత్తజని ఎరువు, 50 [illegible] తుగ, 10 బస్తాల కందులు [illegible] అయినవి.

ఒక వ్యక్తి దుర్మరణం పాలయ్యాడ [illegible] వయస్సు రూ 30 వేలు వుంటుందని అంచనా. ఈ సమాచారం అందిన వెంటనే మూజీపిడు నుంచి అగ్నిమాపక దళాధికారి శ్రీ ఎ. మూర్తి నారాయణ లమ సిబ్బందితో ప్రమాదస్థలానికి వెళి, మంటలను అదుపులోకి తెచ్చారు.

సంగం జాగర్లమూడిలో ముగ్గురు అగ్నిపాలు

తెనాలి, మే 11: ఈ రోజు ఉదయం తెనాలి చుట్టుప్రక్కల అగ్ని ప్రమాదం సంభవించి చాలా నష్టం కలిగించింది.

సంగం జాగర్లమూడిలో ముగ్గురు వ్యక్తులు యీ ప్రమాదానికి గురైనారు. అందులో 11 సంవత్సరాల బాలిక, 50 సంవత్సరాల స్త్రీ, 60 సంవత్సరాల పురుషుడు వున్నారు. 11 యిండ్లు, 4 వాములు దగ్ధమైనాయి. నందివెలుగులో చాలా ఇండ్లు, గడ్డివాములు తగులబడిపోయాయి. తెనాలి, గుంటూరు, విజయవాడనుండి అగ్నిమాపక శకటాలు వచ్చి మంటలు ఆర్పటంలో సేవ చేశాయి.

—:o:—

జూబిలీహాలులో అగ్ని ప్రమాదం కారణాలు

ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 11 : హైదరాబాద్ జూబిలీ హాల్‌లో జరిగిన అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల తీగెలు కలుసుకున్నందువల్ల సంభవించిందనీ, విజయవాడ మున్సిపల్ చోట్ల జరిగిన ప్రమాదాలకు కారణాలు గూర్చి అధికారుల నివేదికకు ఎదురు చూస్తున్నామనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

విజయవాడ నుంచి అధికారులు సంటలు ఆర్పే యంత్రాలను అదనంగా పంపించవలసిందని కోరామనీ, హైదరాబాద్ నుంచి ఒకటి, దగ్గిర ప్రాంతాలనుండి కొన్ని, గుంటూరు, పశ్చిమ గోదావరి ప్రాంతాల నుంచి కూడా అగ్ని మాపక యంత్రాలు వస్తున్నాయని అధికారి వర్గాలలో విచారించగా తెలిసింది.

—:o:—

జైపూర్, మే 11 : రాజస్థాన్ కాంగ్రెస్‌లో [illegible] నిలకల్పడానికి [illegible] కృషిచేయగలమనీ, కాని తమ కృషి [illegible] ఒక్కరి మీదే ఆధారపడి లేదనీ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియాలతో సహకరించాలనీ విన్నవించుకున్నారు.

పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల జీతాలకై సహాయం

సాలీనా రు 5 కోట్లు ఇవ్వవలసిందని కేంద్రానికి అభ్యర్థన: లక్ష్మీనరసయ్య వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 11 : గ్రామ పంచాయితీల నిర్వహణాధికారులకు జీతాలు చెల్లించేందుకుగాను, ఏటా అయిదు కోట్ల రూపాయలు మేరకు సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని, డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

రాష్ట్రంలో 16 వేల గ్రామ పంచాయితీలు ఉన్నాయి. కొన్ని పంచాయితీలకు కలిపి ఒక నిర్వహణాధికారిని నియమిస్తారు.

పంచాయితీల నిర్వహణను చూసేందుకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించవలసిందని, పెక్కుమంది సర్పంచ్‌లు ప్రభుత్వాన్ని కోరారని మంత్రి చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు నిధుల నుండి జీతాలు చెల్లించటం [illegible] కష్టం కనిపిస్తుందనీ అందువల్ల సాలీనా అయిదు కోట్ల రూపాయలు సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని అయన

(మిగతా 2 వ పేజీలో)

చీలకలూరిపేటలో అగ్ని ప్రమాదం

లక్షల విలువైన ఆస్తి బుగ్గిపాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 11 : గుంటూరు జిల్లాలోని చీలకలూరిపేటలో సంభవించిన అగ్ని ప్రమాదంలో ఒక పొగాకు కంపెనీకి చెందిన పది షెడ్డులు, 58 పూరిండ్లు దగ్ధమయ్యాయి. లక్షల కొద్ది రూపాయల ఆస్తి నష్టమైనదని తెలుస్తున్నది. ప్రాణ నష్టం జరిగినట్లేమీ తెలియరాలేదు.

కర్నూలు మునిసిపాలిటీ

ఫారమ్ నెం 6

1920 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) టౌన్ ప్లానింగ్ చట్టము (అక్టు VII ఆఫ్ 1920) సెక్షన్ 12 క్రింద నోటిఫికేషన్ ప్రకటన నోటీసు

(ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతము) టవున్ ప్లానింగ్ నిబంధనలలోని 49 వ నిబంధన ప్రకారము.)

ఈ క్రింద ప్రకటించబడిన నోటిఫికేషను ఆంధ్రప్రభుత్వమువారిచే 31—3—66 వ తేదీన ఆంధ్రప్రదేశ్ గజెట్‌నందు ప్రచురింపబడినది.

నోటిఫికేషను

1920ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతము) టవున్ ప్లానింగ్ చట్టము (అక్టు vii ఆఫ్ 1920) లోని సెక్షన్ 12 ప్రకారము తమకు సంక్రమించిన అధికారముల వినియోగించి ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు కర్నూల మునిసిపల్ కౌన్సిలు వారిని ఈ క్రింది పరిధులలో నివరింపబడిన నిస్తీర్ణములకు వెంబడిన ప్రాంతమును అరు టవున్ ప్లానింగ్ సమానాంతరపు స్కీములను 31 మార్చి67 తేదీలోగా తయారుచేసి, ప్రకటించి, ప్రభుత్వపు ఆమోదమునకు పంపుకొనవలసినదిగా ఆదేశించుచున్నారు.

1. దక్షిణపు కోటగోడ ప్రాంతం టవున్ ప్లానింగ్ స్కీము:—
ఉత్తరం: St No.28 మరియు 35 పేట, పరవరి తుంగభద్రానదివరకు
తూర్పు: తుంగభద్రానది.
దక్షిణం: హంద్రీనది.
పడమర: పెద్దబజారు (1—పేట)

2. తుంగభద్ర దక్షిణపుగట్టు ప్రాంతం టవున్ ప్లానింగ్ స్కీము:—
ఉత్తరం: తుంగభద్రానది.
తూర్పు: కాయబాబా దేవాలయంరోడ్డు.
దక్షిణం: జిల్లాకోర్టు మండి టి. బి. రోడ్ కూడలివరకుగల రోడ్డు.
పడమర: బెంగుళూరు—సికిందరాబాద్ రోడ్ (రోజాహూట్‌రోడ్ అని కర్నూలులో ప్రఖ్యాతిలో వుండ రోడ్డు.)

3. టి. కాంపు ప్రాంతం టవున్ ప్లానింగ్ స్కీము:—
ఉత్తరం: పంద్యాలరోడ్.
తూర్పు: పంద్యాలరోడ్.
దక్షిణం: సర్వే నెంబర్లు 653, 648, 625, 620—ఎ, 619,613 612ల దక్షిణపుహద్దు మరియు సర్వే నెంబరు 588, 589, మరియు 605 వైరుతి మూల వరకు.
పడమర: గుత్తి మరియు డోన్‌రోడ్, [illegible] లో కలియువరకు.

4. [illegible] టవున్ ప్లానింగ్ స్కీము:—
ఉత్తరం: కె. సి. కెనాల్.
తూర్పు: ఆత్మకూరు & వండ్యాలరోడ్.
పడమర: ఆత్మకూరు & వండ్యాలరోడ్.

5. హంద్రినది తూర్పుగట్టు టవున్ ప్లానింగ్ స్కీము:—
ఉత్తరం: కె. సి. కెనాల్ ఆప్సిడక్టు మండి గుత్తిరోడ్‌వరకు.
తూర్పు: గుత్తి మరియు డోన్ రోడ్
దక్షిణం: సర్వే నెం: 600, 599, 598, 541, 540, 539, 536, మరియు 535/బిల దక్షిణపు హద్దు.
పడమర: హంద్రినది.

6. జోహాపురం రోడ్ ప్రాంతం టవున్ ప్లానింగ్ స్కీము:—
ఉత్తరం: హంద్రినది.
తూర్పు: కర్నూలు టవున్ మునిసిపల్ హద్దులు.
దక్షిణం: కర్నూలు కడప కాలువ.
పడమర: కె. సి. కెనాల్‌పిడ జోహాపురం రోడ్ యెడుటల భాగమునుండి సరాసరి జోహాపురంరోడ్ చేరువరకు మరియు జోహాపురం రోడ్‌వెంట, హంద్రినదిమీది పాత వంతెన సమీపము వరకు.

(2) 1920 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) టవున్‌ప్లానింగ్‌చట్టం (అక్టు vii ఆఫ్ 1920)లోని 17 వ సెక్షను ననుసరించి మునిసిపల్ కౌన్సిల్ లేక తగిన అధికారము కలిగినవారినుండి దరఖాస్తుపై అనుమతి పొందవిదే యే వ్యక్తిగాని ఈ స్కీముననందు చేర్చబడియున్న ప్రాంతములోని భూమిలో ప్రవేశించి ఎట్టి కట్టడముగాని కట్టకూడదు. లేక కట్టుటకు ప్రయత్నించకూడదు. లేక కట్టుటకు, కట్టబోవుటకు ఎట్టి కాంట్రాక్టు చేసుకొన కూడదు లేక అమలు జరుపకూడదు.

(3) 1920 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం టవున్‌ప్లానింగ్ చట్టము (అక్టు vii ఆఫ్ 1920)లోని సెక్షన్ 23 ప్రకారము టవున్‌ప్లానింగ్ స్కీము ఏర్పాటుచేయుటవలన ఏ ఆస్తియొక్క విలువనగాని పెరిగినను లేక పెరగబోవుచున్నను సదరు స్కీమును ప్రభుత్వము సెక్షన్ 14 క్రింద ఆమోదించిన విషయము ప్రకటించిన తరువాత ఆస్తి స్వంతదారులనుండి స్కీములోనిర్ణయించిన సంవత్సరముల గడువు ప్రకారము నిర్ణీత రేటును వార్షికపు బెటర్‌మెంటు కాంట్రిబ్యూషనుక్రింద ప్రతి సంవత్సరము వసూలు చేయుటకు మునిసిపల్ కౌన్సిలువారికి అధికారము కలదు. మరియు సెక్షన్ 25 సబ్‌సెక్షన్ (1) క్రింద ఇట్టి బెటర్‌మెంట్ కాంట్రిబ్యూషను సదరుభూమికి ప్రభుత్వమువారికి చెల్లించవలసిన శిస్తులు యేవైనవగా ఉన్నచో అవి మినహా ఫస్ట్ ఛార్జి కాగలదు. అర్హసంవత్సరము వాయిదాలలో వసూలుకు నిర్ణయింపబడిన ఈ మొత్తమును రెండుమార్లుగా చెల్లింపవలెను.

4 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) టవున్‌ప్లానింగ్ చట్టములోని 66 వ నిబంధన ప్రకారము:—

(1) 10 లేక 12 వ సెక్షను నిమనరించి నోటిఫికేషన్ ప్రకటించిన తరువాత సదరు నోటిఫికేషనుకు సంబంధించిన ప్రాంతములో ఆవరణముగల యే వ్యక్తియైనను తనకుగల హక్కులను ఇతరులకు మార్పు చేసిన యెడల అట్లు మార్పు చేసిన వ్యక్తియు, మార్పు పొందిన వ్యక్తియు మార్పుదల పత్రములు వ్రాసుకొన్న మూడు నెలలలోపుగానగాని లేక రిజిస్టరు చేసుకొన్నచో రిజిస్ట్రేషన్ తర్వాతగాని లేక ఎట్టి వ్రాతకోతలు లేకుండ మార్పు చేసుకొన్నచో మార్పు చేయబడిన తరువాతగాని ఇట్టి మార్పు సమాచారము మునిసిపల్ శక్రటరీగారికి నోటీసుద్వారా తెలియజేయవలెను.

(2) సెక్షన్ 10 లేక 12 ప్రకారము నోటిఫికేషన్ ప్రకటించిన తరువాత నోటిఫికేషనుకు సంబంధించిన ప్రాంతములో ఆవరణముగల సొంతదారు డెవర్పెనను చనిపోయినచో అట్లు చనిపోయినవారి హక్కు వారసత్వము ద్వారాగాని లేక ఇతరవిధముగానగాని పొందిన వారు అట్టి హక్కు మార్పు విషయము చనిపోయినవారి మరణము తేదీనుండి ఒక సంవత్సరములోగా వ్రాతమూలకమైన నోటీసు ద్వారా మునిసిపల్ సెక్రటరీకి తెలియజేయవలెను.

(3) ఈ రూలు ప్రకారము ఇవ్వవలసిన నోటీసు మునిసిపాలిటీ సెక్రటరీగారు తెలియజేయునట్టి ఫారములో నుండవలెను. మరియు హక్కు మారకము పొందినవారు లేక సంక్రమించినవారు ఎవరుగాని, కోరిన యెడల అట్టి మార్పుదల లేక సంక్రమణము బుజువు పరుచుకొనుటకు అవసరమైన పత్రములను మునిసిపల్ సెక్రటరీగారి ముందు దాఖలు పరచవలసి యుండును. మరియు

(4) పైన చెప్పినవిధముగా మునిసిపల్ సెక్రటరీగారికి నోటీసు ఇవ్వక తన హక్కులను మార్పుదల చేసిన ప్రతియొక్క వ్యక్తియు తన అక్రమదలవన ఇతర చెల్లింపులకుతోడు బెటర్‌మెంట్ కాంట్రిబ్యూషన్ చెల్లింపు కూడా తాను నోటీసు యిచ్చువరకూ లేక సదరు మార్పుదల మునిసిపల్ రిజిస్టరులలో గుర్తింపబడువరకు చెల్లింపవలసి యుండును. కాని రూల్సులో యే భాగముకాని (a) ట్రాన్స్ ఫర్ పొందినవారు పై కాంట్రిబ్యూషన్ చెల్లింపవలసియుండు బాధ్యతను లేక (b) సెక్షన్ 25 లోని సబ్‌సెక్షన్ (1) క్రింద కౌన్సిలుకుగల ప్రథమ హక్కును తొలగింపజాలవు.

హరిశంకర్,
కర్నూలు, 23—4—66. సెక్రటరీ & స్పెషల్ ఆఫీసర్, కర్నూలు మునిసిపాలిటీ.

కావలయును

అనంతలక్ష్మి ఆయుర్వేదిక్ కాలేజి,
వరంగల్లు — ఆంధ్రప్రదేశ్

సీనియర్ గ్రేడు మరియు జూనియర్ గ్రేడు లెక్చరర్లుగా నియమింపబడుటకు ఈ క్రింద తెలిపిన ఏ ఒక్క అర్హతకల వారైనను దరఖాస్తు చేయుకోరబడుచున్నారు. ఆంధ్ర—'ఆయుర్వేద విశారద' (జి. సి. ఎ. ఎం.), జి. సి. ఐ. ఎం., బి. ఎ. ఎం.& ఎస్., మద్రాసు—ఎల్. ఐ. ఎం., జి. సి. ఐ. ఎం., హెచ్. పి. ఐ. ఎం., జాన్‌నగర్ హెచ్. పి. ఎ. మరియు సంస్కృత పరిజ్ఞానము. 5 ఏండ్ల ప్రత్యక్ష బోధనానుభవము. జీతము స్కేలు జూనియర్ గ్రేడు రు. 180—10—320. సీనియర్ గ్రేడు రు. 220—10—290—15—425. ఇతర అలవెన్సులు లేవు. దరఖాస్తుదారులు కలిగియున్న అర్హతలు, అనుభవమునుబట్టి సీనియర్ లేక జూనియర్ గ్రేడు నిర్ణయించబడును. దరఖాస్తులు, సర్టిఫికెట్ల నకలు కాపీలతోపాటు ప్రెసిడెంట్ వారికి 1—6—1966 లోగా చేరవలయును. మొదట ప్రొబేషన్‌మీద ఉద్యోగము ఒక యేడాదిపాటు వుండగలదు. అటుతర్వాత వారి పని సంతృప్తికరముగ యున్నయెడల పొడిగింపబడువచ్చును. అవసరమైనచో స్వంత ఖర్చులపై ఇంటర్వ్యూకు హాజరగుటకు సిద్ధముగా వుండవలెను. ఎన్నికైన అభ్యర్థులు 20—6—1966 లోగా పనిలో చేరుటకు సంసిద్ధముగా వుండవలెను.

ప్రెసిడెంట్.

చైనా అణ్వస్త్రపరీక్ష శాంతికి మానవ మనుగడకు చేటు

లోక సభలో స్వరణ్ సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 11: చైనా మూడవ అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపింది కదా అనే ప్రశ్న లోగడ తీసుకున్న నిర్ణయాన్ని, చేసుకున్న ఆధారాన్ని, మార్చుకోనక్కరలేదని అయితే 'మనం పరిస్థితుల దృష్ట్యా ఏ విధానాన్ని అతిశ్రద్ధగా పరిశీలిస్తున్నామని శ్రీ స్వరన్‌సింగ్ నిన్న లోకసభలో పేర్కొన్నారు.

అయితే ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో చైనా అణుబాంబు చేయదు అని ఖచ్చితంగా ఒక ప్రకటన చేయమన్నదా? అన్న ప్రశ్నకు శ్రీమతి ఇందిరాగాంధి గాని శ్రీ స్వరన్‌సింగ్ కాని సమాధానం చెప్పలేదు.

సభ్యులు తెచ్చిన సావధాన తీర్మానానికి మారుగా, దేశం అణుసాంకేతిక శక్తిని, నిజ్జానాన్ని పెంపొందించుకుంటుందని ప్రభుత్వం స్పష్టీకరించింది.

శ్రీ స్వరన్‌సింగ్ చైనా అణ్వస్త్ర పాటవ పరీక్షను ప్రపంచ శాంతికి, మానవతా మనుగడకు ప్రమాదకరమని పేర్కొంటూ తీవ్రంగా విరసించారు.

మన విధానాన్ని రూపొందించేటందుకు, అణ్వస్త్ర నిరస్త్రీకరణకు సంబంధించిన నిరాయుధీకరణ చర్చలు, వాటి ప్రగతిని కూడా పరిశీలనలోకి తీసుకోవాలని విదేశాంగ మంత్రి అన్నారు.

మన ప్రభుత్వం నిరాయుధీకరణ చర్చలకు మద్దతు యివ్వాలనుకుంటున్నదే కాని అణుబాంబులను చేయాలని అనుకోడం లేదని ఆయన చెప్పారు.

చైనా ప్రేల్చిన అణ్వస్త్రం ఎట్టిది, ఎంత శక్తివంతమైనది లాంటి వివరాలను సేకరించేటందుకు మన నిపుణులకు ఒకటి రెండు వారాలు పట్టవచ్చునని విదేశాంగమంత్రి చెప్పారు. నేడు విదేశాంగమంత్రి ఒక గంట సేపు సభ్యుల ప్రశ్నల ఎర్పాన్ని ఎదుర్కొన్నారు. సభ్యులలో ఎక్కువమంది, భారత దేశంకూడ అణ్వస్త్రం చేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రష్యా, అమెరికాలు రెండు ప్రధాన అణ్వస్త్ర దేశాలు. అవి అణ్వస్త్ర విస్తరణ జరగదని హామీ యిస్తున్నంతకాలం అణ్వస్త్రాల విస్తరణకు వ్యతిరేక విధానంగలఅణ్వస్త్ర రహిత దేశాలకు బాధ లేదని, కూడా విదేశాంగమంత్రి వివరించారు.

శ్రీ మధులిమాయే యిలా అడిగారు: "అయితే సమితిలో వీటో శక్తి ఉన్న 5 దేశాలకే అణ్వాయుధాలుండాలని, మిగతా దేశాలు కేవలం ద్వితీయ శ్రేణిలోనేవుండాలని మన ప్రభుత్వం భావిస్తున్నదా?" పై ప్రశ్నకు సమాధానమిస్తూ భారతదేశం ఏం దలిలోవుండి వీటో శక్తిలేని దేశాలు రెండో తరగతిదేశాలని అనుకోవడం లేదు అని అన్నారు.

శ్రీ నాథ్‌పాయి ప్రభుత్వం చైనా అణ్వస్త్రాలను "జాతీయ విమోచనోద్యమాలను వాడతాము" అంటున్న మాటలను గుర్రించాలని హెచ్చరించారు. ఎందుకంటే, నాగా, మిజో సమస్యలను వారు పై నిర్వచనంలోకి తేవాలని చూస్తున్నదని ఆయన అన్నారు. శ్రీ హెచ్. పి. మాథుర్ యులా అన్నారు: "మనం అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఖండిస్తున్నంతమాత్రాన చైనా వాటిని లక్ష్యపెట్టదు. పోతే అమెరికా, రష్యాలకు భారత్ అణ్వస్త్ర పోటీలో పాల్గొనరాదు అని చెప్పగల నైతిక స్థైర్యత లేదు".

భారత్ చైనాకు సరిపోగల సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకొనాలి. కేవలం మాటలవల్ల ప్రయోజనం లేదు అని శ్రీ డి. సి. శర్మ అన్నారు.

చైనా చేసిన యీ అణ్వస్త్ర పరీక్ష మన శాస్త్రజ్ఞులు కాని విదేశ శాస్త్రజ్ఞులు కాని తెలియజేశారా? లేక ఎలా తెలిసింది అన్న ప్రశ్నకు శ్రీమతి ఇందిరాగాంధి "చైనా మొదట ప్రకటించింది" అని జవాబు చెప్పారు.

కొన్ని ప్రశ్నలకు శ్రీ స్వరన్‌సింగ్ ఎలాంటి సమాధానాలు యివ్వలేదు.

సూళ్లూరుపేటలో గుల్లసున్నం క్వారీల నిర్వహణ

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

మద్రాస్, మే 9: సున్నపు గుల్లల దొంగ రవాణాను అరికట్టుటకు వెంటనే చర్యలు తీసుకొని, ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఈ గుల్లసున్నం క్వారీలను పూర్తిగా వలె పరిశ్రమలు, రెవిన్యూశాఖ క్రిందకు మార్చాలని కోరుతూ, శ్రామిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ఇ. వేణుగోపాలరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్‌కి ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ఆ విజ్ఞప్తిలో ఇలా వుంది: "నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట తాలూకాలోని 32 గుల్లసున్నం క్వారీలను 40 సంవత్సరాలుగా రెవిన్యూ, పరిశ్రమలశాఖవారు నిర్వహిస్తున్నారు. ఈ గుల్లసున్నం బ్లాకులను ప్రతి ఏడు వేలంవేసి ఎక్కువపాట పాడినవారికి ఇచ్చేవారు. ఈ పద్ధతి 1964 వరకు పాటించ జరిగింది. అప్పుడు మత్స్య శాఖ డైరెక్టరు ఈ సున్నపు గుల్లలకు, చేపల పరిశ్రమకు సంబంధం ఉన్నదని చెప్పి, వీనిపై యాజమాన్యమును తమశాఖకు అప్పగించవలసిందిగా కోరారు. 1965 జూలైలో ఇవి మత్స్య శాఖ క్రిందకు మారాయి. ఆ తరువాత ఈ బ్లాకులను జాలర్ల సహకార విక్రయసంఘానికి ఇచ్చారు. ఈ సంఘం వీనిని నిర్వహించడంలో విఫలమైంది. సంఘంపై మత్స్య శాఖకు నియంత్రణ తప్పిపోయింది. 1966 మార్చి 31 లో ఈ సంఘం కౌలుకాలంకూడా తీరిపోయింది. మత్స్య శాఖ వీనిని సరిగా నిర్వహించ లేకుండా వదలని ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు వెళ్లి ఉన్నాయి.

విజయవాడలో ఉక్కు కర్మాగార దినోత్సవం

విజయవాడ, మే 9: పారిశ్రామికంగా వెనకపడి ఉన్న ఆంధ్ర దేశంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పటం అటు దేశానికి యిటు ఆంధ్ర ప్రాంతానికి కూడ అభివృద్ధి దాయకం అని నిన్నటిరోజు యిక్కడ జరిగిన ఉక్కు కర్మాగార దినోత్సవం సభకు అధ్యక్షత వహించిన అక్కరాజు వెంకట పూర్ణచంద్రరావు ఉద్ఘాటించారు.

'జై భారత్' పార్టీ ఆధ్వర్యాన జరిగిన యీ సభలో అధ్యక్షత వహించిన శ్రీ పూర్ణచంద్రరావు "ఆంగ్లో అమెరికన్ నిపుణులచే స్థల నిర్ణయం జరిగినా, యింత వరకు కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయటం ప్రజాసామాన్యానికి ఎంతో బాధ కలిగిస్తున్నదని అందువల్ల యిక ఏ మాత్రం కాలయాపన చేయక ఆంగ్లో నిపుణులు నిర్ణయించిన విశాఖపట్టణంలోనే ఉక్కు కర్మాగారం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వైద్యుల శ్రీనివాసరావు ప్రసంగిస్తూ విశాఖపట్టణంలోనే ఉక్కు కర్మాగారం నెలకొల్పటం ఆంధ్ర దేశ పురోభివృద్ధికి ఎంతైనా అవసరం అని పేర్కొన్నారు. పరిశ్రమకు కావలసిన ముడి పదార్థాలు దొరికే ప్రాంతాలు ఆంధ్రదేశంలో ఎన్నో ఉన్నాయని ఆంధ్రదేశంలో వ్యవసాయంతో పాటు పరిశ్రమలు కూడా ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉందని విశదీకరించారు.

ఈ సందర్భంలో కార్యదర్శి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీ ఎం. ఆర్. చిరంజీవి వందన సమర్పణ చేశారు.

ఈజిప్ట్, సిరియా నాయకుల మధ్యతరహా పైలట్ పద్ధతిసమావేశం

రష్యా ప్రధాని కోసిగిన్ ఏర్పాటుచేసే సూచన

కయిరో, మే 11: ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌కు, సిరియా ప్రధాని డాక్టర్ యూసఫ్ జిబియేన్‌ల మధ్య తరహా సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల సోవియట్ యూనియన్‌లో సిరియా ప్రధాని పర్యటన జరిపిన సమయంలో శ్రీ కోసిగిన్ తన ప్రతిపాదనను గురించి ఆయనతో చర్చించారు.

ఆరబ్‌రిపబ్లిక్, సిరియా నాయకుల సమావేశం కయిరోలో జరుగవచ్చునని అనుకొంటున్నారు. అయితే శ్రీ కోసిగిన్ కూడా ఆ చర్చలలో పాల్గొంటారా లేక చర్చలకు ప్రాతిపదికను ఏర్పరుస్తారా అన్న విషయం తెలియలేదు.

—:o:—

తెలంగాణాలో ఆహారపరిస్థితి

మే 28 వ తేదీన జిల్లా కలెక్టర్ల చర్చ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 11: తెలంగాణాలోని తొమ్మిది జిల్లాల కలెక్టర్లు మే 28 వ తేదీన హైదరాబాద్‌లో సమావేశమై, ప్రతి జిల్లాకు అవసరమైన కిరోసిన్‌నూనె, ముడి నూనె పరిమాణాన్ని గురించి, ఆహారపరిస్థితిని గురించి సమీక్షిస్తారని, సివిల్ సప్లయిల కమిషనర్ శ్రీ జె. పి. ఎల్. గ్విన్ తెలియజేశారు.

శ్రీ గ్విన్ ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ, ఆదిలాబాద్, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో, ఆహారధాన్యాల కొరత ఉన్నదనీ, ఈ జిల్లాలకు వాస్తవంగా ఎంత మేరకు ఆహారధాన్యాలు అవసరమయ్యేదీ జిల్లాకలెక్టర్లు తమ సమావేశంలో అంచనా వేస్తారని చెప్పారు.

కేంద్రం రాష్ట్రానికి యిచ్చే కిరోసిన్ అదనపుకోటావల్ల అన్నిజిల్లాల అవసరాలు తీరగలవన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఇటీవలనే సర్కారు, రాయలసీమ జిల్లాల కలెక్టర్లు విడివిడిగా విజయవాడ, నెల్లూరులలో సమావేశమై ఆ రెండు ప్రాంతాలలో ఆహారధాన్యాల అవసరాలను గురించి అంచనా వేసిన విషయం పాటకులకు విదితమే.

—:o:—

తెయిరోకు కోసిగిన్ రాక లక్ష్యం

పరిశీలకుల ఊహాగానాలు

కెయిరో, మే 11: సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్, ఈజిప్టు అధ్యక్షులు నాసర్‌ల మధ్య అధికార సంభాషణలు నేడిక్కడ ప్రారంభమవుతున్నాయి.

సంయుక్త అరబ్‌రిపబ్లిక్‌కు సోవియట్ ప్రధాని రావడానికి కారణాన్ని గురించి ఇక్కడి పెక్కురకాల పుకారులు బయలుదేరుతున్నాయి.

పరిశ్రమలపై గ్రామ పంచాయతీల పన్నులు తగ్గింపుపై పరిశీలన: లక్ష్మీనరసయ్య వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 11: రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలు పరిశ్రమపై విధించిన పన్నులు తగ్గించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని, పంచాయితీ రాజ్యశాఖ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, మాచెర్ల సిమెంట్ ఫ్యాక్టరీ, హిందూస్థాన్ మెషీన్ టూల్స్, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ వంటి పెద్ద సంస్థల ప్రతినిధులు తమను కలుసుకొని, గ్రామ పంచాయితీలు తమపై విధించిన పన్నులు చాలా ఎక్కువగా ఉన్నవని తెలిపారని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలలో 50 శాతం సూటికి నూరుపాళ్ళు పన్నులు వసూలు చేస్తున్నామని, 25 శాతంకన్నా తక్కువ పన్నులు వసూలు చేసిన పంచాయితీలు రాష్ట్రంలో లేనేలేవని ఆయన అన్నారు.

విజయవాడ బస్సుల స్టే ఉత్తర్వు రద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 11: విజయవాడలో మరో 20 బస్సులు నడిపించడానికి వీలుగా, లోగడ కార్మిక శాఖామంత్రి ఇచ్చిన స్టే ఉత్తర్వును రద్దు చేశారని, విజయవాడ పట్టణ బస్సు ప్రయాణీకుల సంఘం అధ్యక్షులు శ్రీ పి. వి. రాఘవయ్య తెలుపుతున్నారు.

శ్రీ రాఘవయ్య, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, గారలు కార్మికశాఖామంత్రిని కలుసుకొని 1949లో విజయవాడలో నడపడానికి 21 బస్సులు మంజూరుఅయినవనీ, 1966లో మరో 20 బస్సులకు జిల్లా రవాణా అధికారులు అంగీకరించగా అధికారులు కూడా ఆమోదం తెలిపారనీ, అదనపు బస్సులు రావడానికి లోగడ మంత్రి ఇచ్చిన నిలుపుదల ఉత్తర్వును రద్దు చేయాలనీ కోరారు.

దానిపై మంత్రి నిలుపుదల ఉత్తర్వును రద్దు చేశారని శ్రీ రాఘవయ్య తెలుపుతున్నారు.

ఉథాంట్‌తో పార్థసారథి చర్చలు

ఐక్యరాజ్యసమితి, మే 11: సమితిలో భారత్ ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి మొన్న సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను కలుసుకుని ఆయనతో అరగంటసేపు చర్చించారు.

ఉథాంట్, పార్థసారథిలు అంతర్జాతీయ పరిస్థితిపైన, ప్రత్యేకంగా యూరాపప్‌లో ఇటీవల సమితి ప్రధాన కార్యదర్శి పర్యటన దృష్ట్యా, పరిస్థితిని గురించి ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకున్నట్లు తెలుస్తున్నది.

స్వాతంత్ర్య రక్షణకై సదా అప్రమత్తత

—ఇందిరాగాంధి పిలుపు

న్యూఢిల్లీ, మే 10

దేశ స్వాతంత్ర్య పరిరక్షణకై ప్రజలు సదా అప్రమత్తతతో వుండాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు అన్నారు.

1857 విప్లవం వార్షిక సమావేశానికి ప్రధాని నేడు ప్రారంభోత్సవంచేస్తూ భారత దేశానికి యింకా విదేశీ ప్రమాదం తప్పలేదని అన్నారు. ఈ సమావేశాన్ని ఉత్తరభారత కాంగ్రెసు స్వాతంత్ర్య యోధుల సంఘం ఏర్పాటు చేసింది.

మరొకసారి యుద్ధంవస్తుందోరాదో చెప్పటం కష్టం. అయితే ఎట్టి అవాంతర పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా వుండాలని శ్రీమతి గాంధి అన్నారు.

రక్షణ సన్నాహాలు జరుపుతూనే ఆంతరంగిక లోపాలయిన అనైక్యత మొదలైన వాటిని రూపుమాపాలని ప్రధానిఉద్బోధించారు.

భారతస్వాతంత్ర్యసమరంలో ప్రాణాలుకోల్పోయిన అసంఖ్యాకులైన యోధులకు ప్రధాని జోహార్లు అర్పిస్తూ, వారి స్మృతి చిహ్నాంగా వారి ఆశయాలను పాటించాలని అన్నారు. భారతదేశం విదేశీపాలనుండి విముక్తి పొందటమే గాక పటిష్టంగా, సమైక్యతగా, పురోభివృద్ధి చెందాలని వారు భావించారని ఆమె అన్నారు.

స్వాతంత్ర్యయోధులకోరికలుసఫలంకావటానికి ఎంతో కృషి జరగాలి. ఇప్పటికి కేవలం రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే పొందగలిగాము. పేదరికం, నిరుద్యోగం, వ్యాధులు మొదలైనవాటినుంటి యింకా దేశానికి స్వాతంత్ర్యం లభించలేదు. ఇటీవలికాలంలో బయటినుండి దురాక్రమణప్రయత్నంజరిగినప్పుడల్లా ప్రజలు సమైక్యతను ప్రదర్శించారు. అయితే యీరక్షణ ఇందుకు భిన్నంగా వుంటున్నదని అని ప్రధాని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం లభించిన అనంతరం పదిహేను సంవత్సరాలలోను ప్రజల శ్రేయస్సుకు ఎంతో కృషి జరిగింది.

న్యూఢిల్లీలోని నెహ్రూ నివాస భవనాన్ని జాతీయ ప్రదర్శనంగా మార్చడంలో భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నెన్ని కష్టనష్టాలు ఎదుర్కొనవలసి వచ్చిందో తెలియజేయటానికేనని ప్రధాని వివరించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర మంత్రి శ్రీ జగజ్జీవనరామ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం గల త్యాగ నిరతిని యిప్పుడుగూడా ప్రజల అలవర్చుకొనాలని అన్నారు.

—:o:—

కామకోటిస్వామి జయంతి ఉత్సవం

విజయవాడ, మే 7: శ్రీ కాంచీ పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వాములవారి 73వ జయంతి ఉత్సవము నిన్న సాయంకాలం ఇక్కడి సత్యనారాయణపురంలోని కళ్యాణమండపంలో అత్యంత శ్రద్ధాభక్తులతో జరిగింది.

ఉదయం బ్యారేజివద్ద విజయేశ్వరాలయము నందు అభిషేకము, అర్చనలు జరిగాయి. అనంతరం భాష్య ప్రవచనం నిర్వహింపబడింది. సాయంకాలం జయంతి సభ జరిగింది. సభా అనంతరం శ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రి కథ గానం చేశారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు:
ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం, మే 13:

హైదరాబాద్-ఎ
(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్యగోష్ఠి 7.15 గాంధిమార్గము 7.45 సంగీతశిక్షణ.
మ. 12.30 కార్మికుల కార్యక్రమము 12.30 వనితావాణి 1.40 చిత్రసీమ.
సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితసంగీతం 5.50 పద్యపఠనం 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 దిక్కు 7.25 ముఖ్య ప్రకటనలు. 7.30 జయభేరి 7.45 సంగీత కచేరి 9.30 సాహిత్యసందిని 10.00 ఖయాల్ 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (333.3 మీ)
విశాఖపట్నం (322.6 మీ)
సా. 5.30 నుండి రా. 9.30 వరకు.

(89.42 మీ)

ఉ. 6.00 ఎ వలె 8.00 ఎ వలె.
మ. 12.30 ఎ వలె 2.10 వాద్యసంగీతం 2.20 ఎ వలె.
సా. 5.30 ఎ వలె 7.15 ఎ వలె 9.30 ఎ వలె 10.35 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్యసంగీతం 7.15 గాంధి మార్గము 7.40ఎ. జగన్నాథం 8.30 హైదరాబాద్‌వెళి.
మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి
సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితసంగీతం 6.05 వాద్యబృందం 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 దిక్కు 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 జయభేరి 7.45 సంగీతకచేరి 9.30 సాహిత్యసందిని 10.00 ఎ. జగన్నాథన్ 10.35 జనగణమన.

మద్రాసు ఎ
(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.05 ఎస్. రంగనాథన్ 6.45 తుంగిప్పాడల్‌గలో 7.00 వాద్యసంగీతం 7.30 గాంధిఅంజలి 8.15 రామ్నాడ్ కృష్ణన్ 9.45 పదోటన్ 10.30 మధురగీతం.
మ. 11.55 ప్రాంతీయ సెయిదిగల్ 12.30 ఎస్. రంగనాథన్ 1.00 స్త్రీలకు 1

'అర్హత గలవారికి అప్పులు అందడంలేదు'

ముఖ్యమంత్రి విచారం: రాష్ట్ర సహకార సంఘానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు మే 10:

సహకార సంఘాల ద్వారా ప్రజలకిచ్చే ఋణాలు మే మొత్తం చాలా తక్కువనీ, యీ మొత్తమైనా అర్హులైనవారికి కాక చలుకుబడి గలవారికే అందుతున్నదనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

రాష్ట్ర సహకార సంఘం ప్రారంభోత్సవానికు అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రి మరికా ఇలా అన్నారు: "క్రమంగా పని చేయవలసిన సహకార సంఘాల వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోదు. ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసికోవాలి? ప్రభుత్వానికి ఇప్పటికే అనేక సమస్యలున్నాయి. వాటికి మరి కొన్నిటినిజోడించడం మా అభిమతం కాదు.

"సహకారోద్యమాన్ని జయప్రదం చేసేందుకు వీలుగా రాష్ట్రంలో పరపతి సంస్థలు కష్టం కావాలి. ఇప్పుడు ఉన్న పరపతి సౌకర్యాలే అంతమాత్రం. ఇది అయినా అర్హులైన వ్యక్తులకు అందడం లేదు. ఇది బ్రహ్మానందరెడ్డికి చలుకుబడిగల వ్యక్తులకు అందుతోంది. ఇది చాలా విచారకరమైన విషయం. ఇటీవల పోగొట్టుకున్న ఖ్యాతిని సహకార సంఘాలు తిరిగి పొందుతాయనే ఆశిస్తున్నాను.

గవర్నర్ శ్రీ తమనీల్ సంఘాన్ని ప్రారంభిస్తూ, సహకారోద్యమంలో పనిచేసే వ్యక్తులపైనే యీ ఉద్యమం జయప్రదం కావడం ఆధారపడి ఉన్నదన్నారు. పరిణామైన అర్హత లేదనుకునే యీ ఉద్యమం వివరం అవుతున్నదన్నారు. సహకార సంఘాలను అధికారులు నిర్వహించగలరని ప్రభుత్వం భావించే పక్షంలో, వారికి మరికొన్ని అధికారాలు వీలుచానికి వెనుకాడరనే భావిస్తున్నానన్నారు.

సంఘాధ్యక్షుడు స్వాగతం చెప్పారు. కార్యక్రమాన్ని కందా సమర్పణ చేశారు.

—:o:—

విజయవాడలో సినీనటులప్రదర్శనలు

పోలీస్ కళాశాల సహాయార్థం

విజయవాడ, మే 10: కళాకారులు తమకు తెలిసినవన్నీ ప్రేమిస్తూనే విద్యాభివృద్ధికి పెద్ద ఆటంకే గాని కళలు అభివృద్ధి వెంట మరి పెట్టి ఎక్కువగా శాసనసభ్యుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడిక్కడ అన్నారు.

బందరు పోలీస్ కళాశాల పునరుద్ధరణ నిధి కొరకు సినీ కళాకారులు నేటి రాత్రి ఇక్కడ ప్రదర్శనలు యిచ్చిన సందర్భంలో జరిగిన సభకు శ్రీ అప్పారావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కాట్రగడ్డ శ్రీనివాసరావు, పార్థసారథి వేంకటేశ్వరరావు, బందా కనకలింగేశ్వరరావు గార్లు నటీనటులను పూలమాలలతో సత్కరించారు.

జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఆనందరావు నిధి సేకరణకు తోడ్పడిన వారినందరికీ కృతజ్ఞత తెలిపారు. శ్రీ బందా కనకలింగేశ్వరరావు సన్మాన పత్రం చదివారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సమాధానమిస్తూ దేశానికి అవసరం వచ్చినప్పుడు సేవ చేయడానికి తాము సిద్ధమేనన్నారు.

శ్రీ బందా వందన సమర్పణ చేశారు. ఆ తర్వాత వినోద కార్యక్రమాలు జరిగాయి.

శ్రీ మంటపాల సంగీత కచ్చేరీ జరిపారు. శ్రీ రమణారెడ్డి, మేజిక్ ప్రదర్శనాన్ని నిర్వహించారు. కుమారి చంద్రకళ కూచిపూడి నృత్యం చేసింది. శ్రీ రంగారావు గిరీశం ఏకపాత్రాభినయం చేశారు.

వదలవాడ, రేంగి, గిరిజ, 'చెవిటి ప్రేమ' నాటికలోను, చలం, శారద, భూసారపు వేంకటేశ్వరరావు 'తైలామృత' నాటికలోను అక్కినేని, జగ్గయ్య, గుమ్మడి, నాగయ్య, రావి కొండలరావు, అంజలి, సావిత్రి, కృష్ణకుమారి, మార్కండేయశాంతం 'అంతా ప్రేమమయం' నాటికలోను పాల్గొని ప్రేక్షకులను అలరించారు.

ఈ ప్రదర్శనల వల్ల సుమారు 1.50 లక్షల రూపాయలు వసూలయ్యాయని తెలిసింది.

—:o:—

ఆల్బేనియా బృందానికి మావో విందు

పెకింగ్, మే 10: చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మావో సేటుంగ్ నేడు ఆల్బేనియా ప్రతినిధి వర్గ మొకదానిని కలుసుకున్నట్లు సమాచారం వార్తా సంస్థ ప్రకటించింది.

గత నవంబర్ తర్వాత మావో సేటుంగ్ చెందిన వార్త వెలువడటం యిదే ప్రథమం. పాశ్చాత్య దేశాలన్నింటా మావో తీవ్ర అస్వస్థులనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి.

అయితే ఆల్బేనియా ప్రతినిధి వర్గంలో మావో సమావేశం ఎప్పుడు జరిగినదీ యీ వార్త వివరించలేదు. ఆ ప్రతినిధి వర్గం పెకింగ్‌కు రెండు వారాల క్రితం చేరుకున్నారు.

72 సం.ల మావో, యీ ఆల్బేనియా బృందంతో సుహృద్భావ చర్చలు జరిపిన తర్వాత వారికి విందు కూడా యిచ్చారట. ఈ చర్చలలో చౌ ఎన్ లై కూడా పాల్గొన్నారు.

చైనా అణ్వస్త్ర పరీక్ష ప్రమాదం

అమెరికా నిపుణుల అంచనా

బొంబాయి, మే 10: చైనా ప్రేల్చిన 3 వ అణుబాంబువల్ల వచ్చేఅణుధూళి ప్రమాద ఉత్పాతార్థ గోళంలో ఎక్కువగా పడగలదని అమెరికాలోని అణుశక్తి నిపుణులు భావిస్తున్నారు.

భూమధ్యరేఖకు ఉత్తరంగా 30—60 డిగ్రీల అక్షాంశ రేఖల మధ్య ప్రాంతంలో అణుధూళి పడుతుందని అంచనా. ఈ ప్రాంతంలో చైనా కూడా ఉంది. చైనాతో పాటు జపాన్, దిగువ కొరియా, అమెరికా, యూరప్, రష్యా, ఉత్తర ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాలు ఉన్నాయి. వచ్చే నెల రోజులలోను కురిసే వర్షాలవల్ల యీ అణుధూళి క్రిందికి రాగలదని వీరు భావిస్తున్నారు.

ఈ విషయాలను ఇక్కడి అమెరికా సమాచార కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

కోసిగిన్ కైరోకు రాక

ఆర్థిక విషయాలపై నాసర్‌తో చర్చలు

కైరో, మే 10: సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ నేడు యిక్కడకు వచ్చారు. ఈయన సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో ఎనిమిది రోజులపాటు అధికార పర్యటన చేస్తారు.

శ్రీ కోసిగిన్ 18 నెలల క్రితం ప్రధాన మంత్రి అయిన తర్వాత, కమ్యూనిస్టేతర దేశంలో అధికారయుతంగా పర్యటించడం యిదే మొదటిసారి.

శ్రీ కోసిగిన్ రాకపై కైరో రేడియో ప్రత్యేక వ్యాఖ్యానాన్ని ప్రసారం చేసింది. పశ్చిమాసియా దేశాల వ్యవహారాలలో సోవియట్ ఎక్కువ ఆసక్తి చూపుతున్నదని చెప్పడానికి శ్రీ కోసిగిన్ పర్యటనను పేర్కొంటున్నారు.

శ్రీ నాసర్, శ్రీ కోసిగిన్‌లు ఆర్థిక విషయాలను గురించి సంప్రదించినట్లు తెలుస్తోంది.

—:o:—

పెలవుమండి తిరిగిరాగానే ఆటవీశాఖ డివ్యూటీ కన్సర్వేటర్ శ్రీ జేమ్సురావుల్‌ను తిరిగి రాజంపేటకు శ్రీ ఎన్.చంద్రపాల్ స్థానే డివిజనల్ ఆటవీశాఖాధికారిగా నియమించారు.

గుంటూరునుంచి హైదరాబాదు వచ్చే లారీలో శవం

మలక్ పేటవద్ద ముగ్గురి అరెస్టు

("ఆంధ్రపత్రిక ప్రతినిధి") హైదరాబాదు, మే 10:

గుంటూరునుంచి నిన్న తెల్లవారుఝామున నగరానికి వస్తున్న ఒక లారీలోవున్న ఒక వ్యక్తి శవాన్ని లారీ నగరంలో మలక్ పేట సమీపంలో వుండగా నగర పోలీసులు, హత్య అన్న అనుమానంపై లారీని స్వాధీనం చేసికొని, అందులోవున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.

ఈ లారీలో మిరపకాయల బస్తాలు రవాణా అవుతున్నాయి. మలక్‌పేటవద్ద మహాబూబ్ భవనంకు సమీపంలో లారీలోవున్న ముగ్గురు వ్యక్తులు శవాన్ని తిరిగి విజయవాడ తీసుకు వెళ్లే తలంపుతో ఒక టాక్సీని మాట్లాడుతూండగా, ఒకటవ డివిజన్ పోలీసులు అనుమానంపై వారిని అరెస్టు చేశారు. శవాన్ని గూర్చి ఆ ముగ్గురినీ అడుగగా, ఆ వ్యక్తి సహజమైన చావు చచ్చినట్లు సమాధానమిచ్చారట. శవాన్ని విజయవాడ తీసుకు వెళ్లేందుకు రు 190 లకు టాక్సీని మాట్లాడారు.

ఈ విషయంలో ఒకటవడివిజన్ పోలీసులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో, పోస్టుమార్టం పరీక్షలో, చనిపోయిన వ్యక్తి దేహంపై తీవ్రమైన గాయాలు, ముఖ్యంగా వెన్నెముక బాగా దెబ్బతినట్లు కనుగొన్నారు. దీనివల్ల, ఆ వ్యక్తి హత్య చేయబడ్డాడనే పోలీసులు అనుమానించారు. ఈ సంఘటన కొండవల్లి అడ్డరోడ్డునుంచి నగరానికి మధ్యలో ఎక్కడో అక్కడ జరిగి ఉండాలని వారు అనుమానం పడుతున్నారు.

అరెస్టు చేయబడిన ముగ్గురిలో ఇరువురు హైదరాబాదుకు చెందినవారు కాగా, మరొకరు గుంటూరు నివాసియని తెలుస్తోంది. ఈ ముగ్గురిలో ఒకడు లారీ క్లీనర్ అని కూడా తెలుస్తున్నది. చనిపోయిన వ్యక్తి లారీడ్రయివరయి ఉండవచ్చునని అనుకుంటున్నారు.

ఒకటవ డివిజన్‌కు చెందిన అసిస్టెంట్ కమీషనర్ శ్రీ పరసింహమూర్తి ఆధ్వర్యంలో ఎస్.ఐ. శ్రీ వీరభద్రరావు ప్రాథమిక దర్యాప్తు జరిపారు. హత్య జరిగినట్లు కేసు రిజిస్టర్ చేశారు. మిగిలిన విషయాలను దర్యాప్తు చేసేందుకు కేసును నగర పరిశోధనశాఖకు అప్పగిస్తున్నారు.

—:o:—

టాక్సీ ప్రమాదంలో ఇద్దరి మరణం

హైదరాబాదు, మే 10: మే నాలుగవ తేదీన చిత్తూరు వద్ద సంభవించిన టాక్సీ ప్రమాదంలో, అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు మరణించారని నేడిక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

పెనమలూరులో ఘోర అగ్నిప్రమాదం

6 గురు సజీవదహనం: 900 గృహాలు దగ్ధం

రు. 25 లక్షలవరకు ఆస్తినష్టమైనట్లు అంచనా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) విజయవాడ, మే 10:

ఇక్కడకు ఆరు మైళ్ళ దూరంలో వున్న పెనమలూరు గ్రామంలో నేటిమధ్యాహ్నం దారుణమైన అగ్నిప్రమాదం సంభవించి మొత్తం 900 గృహాలు పూర్తిగా దగ్ధమై అయినాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు వ్యక్తులు సజీవంగా దహనమైపోయారు.

మరొక కుటుంబంలో ఒక ముదుసలి స్త్రీ మరణించింది. అయిదుగురికి ఒళ్ళు కాలింది. అందులో ఒకరి స్థితి ప్రమాదకరంగా వుంది. గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు.

పెనమలూరు గ్రామం అంతా నేటి రాత్రి భయంకరంగా వుంది. కాలిపోయి, కూలిపోయిన మొండి గోడలు, శిథిలాల నుంచి ఇంకా ఎగసి వస్తున్న మంటలు కొంపాగోడూ పోయిన ప్రజల దీనాలాపాలు భీభత్సంగా వుంది. నేటి రాత్రి ఒంటి గంటవేళకు కూడా పెద్ద పెద్ద గడ్డివాములు కొన్ని పెంకుటిళ్ళు తగలబడుతూనే వున్నాయి.

శ్రీ కిలారు వెంకట్రామయ్య గారింట్లోనే అయిదుగురు సజీవంగా అగ్నికి ఆహుతి అయినారు. ఆ యింటిలో రెండుమూడు రోజులలోనే వివాహవుపొలాత్సవం జరుగనున్నది. పెండ్లికోసమని స్త్రీలు అందరూ ఒక చోట చేరి బియ్యం ఏరుతుండగా మంటలు వారిని చుట్టుముట్టేశాయి. ఆ యింటికి ఫర్లాంగు దూరంలో వున్న యిళ్ళలో 'మొదట అగ్నిప్రమాదం సంభవించింది. అక్కడనుంచి రవ్వ వచ్చి ఈ యింటిమీద పడింది. పొగ మంట వాళ్లు పైవులా కమ్ముకుపోవడంతో లోపలవున్నవారు బయటకు రాలేకపోయారు. దాదాపు అయిదుగురు ఒకే గదిలో ఉండగానే పైనుంచి మండిపోతున్న కప్పు వారిపై కూలిపోయి వారి ప్రాణాలను హరించివేసింది. కనీసం వారి అస్థిపంజరాలు కూడా లభ్యమయ్యే యోగం లేదు.

గదిలో ఒక మూల నల్లగా మసి అయిపోయిన ఒక అస్థిపంజరం మాత్రం బయటకు కన్పిస్తోంది.

మంటలను వల్లకుండానికి వీలూరు నుంచి ఒక అగ్నిమాపక యంత్రం మాత్రం రాత్రి ప్రొద్దు పోయిన తర్వాత వచ్చింది.

ఈ ప్రమాదంలో మొత్తం 25 లక్షల రూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగి ఉంటుందని, గ్రామ మునసబు శ్రీ కిలారు వెంకట సుబ్బారావుగారు తెలియజేశారు.

అగ్ని ప్రమాదంలో మరణించిన వారి పేర్లని (1) మాటుకపాటి శోభాదేవి (వయస్సు 26 సం.), (2) కిలారువాగేంద్రమ్మ (50 సం.) (3) కిలారు బుల్లెమ్మ (60 సం.) (4) వెలవల బామ్మ (60 సం.) (5) మాటుకపాటి శోభాదేవి కుమారుడు (రెండు సంవత్సరాలు) (6) సూదులకంటి కోటేశ్వరమ్మ.

విజయవాడ తహసీల్దారు నేటి రాత్రి పెనమలూరు గ్రామాన్ని సందర్శించారు.

—:o:—

కృష్ణలంక అగ్నిప్రమాదం

కొన్ని వివరాలు

విజయవాడ, మే 10:

ఇక్కడ కృష్ణలంకలోని క్రమరాంబపురం, డ్రైవరుపేట, శివశంకరపురం ప్రాంతాలలో ఒకే రోజు మధ్యాహ్నం జరిగిన ఘోర అగ్ని ప్రమాదం సమయంలో మంటలను చూస్తూ ఆ భయంకర దృశ్యానికి తట్టుకోలేక ఒక 75 సంవత్సరాల వృద్ధురాలు శ్రీమతి గండికోట మహాలక్ష్మమ్మ హఠాన్మరణం చెందింది. మూడు గదులకు చర్మం కాలి శరీరమంతా పచ్చివుండు అయింది. కాలిపోయిన 415 వసతి గృహాలలో 60 మాత్రం చిన్న గుడిసెలు, మిగిలినవంతా మంచి గోడలతో ఉన్న తాటాకు కప్పు ఉన్న గృహాలు, తాటాకు వరుండా గల డాబాలు. కాలిపోయిన యింటి నుంచి వడవలేని 85 సంవత్సరాల నాగమ్మను అంచలంచలగా కొంతసేపు లుద్దరు భుజాల మీద మోసుకొని మరికొంత సేపు ఒక మంచం మీద పడుకోపెట్టి దోలీగా మోసుకొని పోయి విశ్రాంతి ప్రాంతానికి చేరవేశారు.

రాత్రి 8 గంటలయినా యింకా మంటలు బాగా చల్లారలేదు. మూడు లక్షల మీద పడక శకలాలు వచ్చినా చేయకలిగినంత సహాయం చేయలేక పోయి, నీరు లభించక నిస్సహాయ స్థితిలో ఉండి పోయాయి. వాకలి వారికి నిర్మించిన దోబీ ఖానాలలోని నీరు ఏ మాత్రం సరిపోలేదు. అనేక యిండ్లలో కుప్పలుకుప్పలుగా బిడ్యంకారిపోయి ఉన్నాయి. మిప్పపప్పు, కాయకూరలుఅన్ని కూడ ఉడికి మాడిపోయాయి. కొన్ని నెలల పాటు ఉపయోగపడే ఉరగాయ పచ్చళ్లన్ని అగ్ని హోత్రుని పాలయాయి. రేపటి ముహూర్తానికి జరగబోయే వివాహాలకు చేసుకున్న పందిళ్లు అనేక కొట్లు పీకివేయాల్సి వచ్చింది. శిథిలం కరవుపురంలోని శివాలయానికి సంబంధించిన ఆర్చిరాబడివచ్చే ఘుండ్లు దహనమైపోయాయి. తన స్వంత ఆస్తులంతా నిర్జించి అక్కడ ఉంటున్న శ్రీ బోధానందేంద్ర సరస్వతీస్వాములవారు దేవాలయ ఆస్తి నష్టం అయినందుకు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తమ విచారం ప్రకటించారు. "ఈ కృష్ణలంకకు ఎప్పుడు ఇంతే! గతి మోక్షం లేదు. ఎందెకాలంలో అగ్నిప్రమాదాలు, వర్షకాలంలో వరదలు యిక ఎప్పుడూ తప్పవా?" అని జనం కుమిలిపోయి కూర్చున్నారు. అనేక యిండ్లలో బింకెలు, తప్పెళ్లు, బీర్వాలు, పందిరిపట్టె మంచాలు కూడ దహనం అయిపోయి కొన్ని యిండ్లలో లోపలి సామానులన్ని కరిగి పోయాయి. కొంత బంగారం కొంత కరిసి కూడ భస్మీభూతం అయిందని చెప్పబడుతోంది. ఒక కట్టెల అడితి, ఒక చిల్లరకొట్టు పూర్తిగా దహనమై పోయాయి.

కృష్ణమీద రైలుబ్రిడ్జికి సమీపంలో శ్రీ గోలికృష్ణరావు దాబాకు దక్షిణాన ఉన్న బుల్లెమ్మ యిల్లు యీ మధ్యాహ్నం 2—15 గంటలకు అంటుకుంది. మంటలు ఉత్తరంగా వ్యాపించకుండా ఆ డాబా ఆపిందని చెప్పబడుతోంది. అక్కడున్న 152 నివాస గృహాలుకాలిపోయాయి. అయితే యీ ప్రాంతంలో ఇంటి సామాన్లు అంతగా నష్టం అయినట్టు కనిపించదు. అందరు తమ విలువగల సామాన్లన్నీ ఎంతో శ్రమ మీద బయటకు లాక్కున్నారు. ఈ మంటలను చూచి అక్కడికి మూడు ఫర్లాంగులలో వున్న డ్రయివరుపేట నివాసులు కొందరు పరుగెత్తుకుంటూ అక్కడికి వచ్చి విచారంతో దృశ్యాలు లిఖిస్తున్నారు. 15 నిమిషాలు అయిందో లేదో అటు తిరిగి చూచేటప్పటికి తాము నివశిస్తున్న డ్రయివరుపేట అంటుకున్నట్లు మంటల్ని చూచి పరుగెత్తారు. వెంటనే దానికానుకొనివున్న శివశంకరపురానికి కూడా మంటలు వ్యాపించాయి. గాలి ప్రబలంగా వీస్తుండటం వల్ల యీ మూడు ప్రాంతాలలోని దహనం కార్యాన్ని అగ్నిదేవుడు అరగంటలో పూర్తి చేసుకున్నాడు.

భ్రమరాంబపురానికి తూర్పుగా మూడు ఫర్లాంగులకు పైగా దూరంలో ఉంది డ్రయివరుపేట. ఈ రెండు ప్రాంతాలకు మధ్య ప్రాంత మంతా నిర్జనం. స్మశానం, దోబీ ఖానాలు ఉన్నాయి. డ్రయివరుపేటలో మొట్ట మొదట నిప్పు అంటుకున్న యిల్లు శ్రీ పల్లంపోతు పోతురాజుది. ఇంటి వారెవ్వరు గ్రామంలో లేరు. ఆ యింట్లోనే మరొక భాగం యింట్లో వారు ఉన్నారు. మంటలు లేవటం చూచి తమ యిల్లు సర్దుకోటం ప్రారంభించేటప్పటికే మంటలు ఆ యింటికే పాకాయి. అక్కడి నుండి శివశంకరపురం పాకాయి. ఈ రెండు ప్రాంతాలలో 50 చిన్న గుడిసెలు, 199 పెద్ద యిళ్ళు కాలిపోయాయి.

భ్రమరాంబపురంలో ప్రారంభమయిన నిప్పు రవ్వ డ్రయివరుపేట పోయి అక్కడ దహనకాండ ప్రారంభ మయింది అని చెప్పబడుతోంది. "ఇంత దూరం ఆ నిప్పు రవ్వ రాగలదా? డ్రయివరుపేటలో ప్రత్యేకంగా నిప్పు అంటుకుంది" అని డ్రయివరుపేటలో చాలా కాలంగానివసిస్తున్న శ్రీ దోసపాటి శేషగిరిరావు ఆంధ్రపత్రిక విలేకరితోచెప్పారు. "అలా అనవద్దు ఒక పర్యాయం ఒక గ్రామంలో అంటుకున్న నిప్పు పెంకు మూడు మైళ్ల దూరంలో ఉన్నమరో గ్రామంలో పడి గ్రామాన్నంతా దహనం చేసింది" అని శ్రీ కోటయ్య అన్నారు. బహుశా యిదే సంభవం అని ప్రజలు అంటున్నారు.

"మళ్లీ అతివాద కమ్యూనిస్టులు జైలు నుండి దిగారు." అని అక్కడక్కడ విని పించినా, అటువంటి మాటకు ఆధారం ఎంతమాత్రం కనిపించటంలేదు. పోలీసు అధికారులు కూడ యిది కేవలం ప్రమాదవశాత్తు జరిగిన దుర్ఘటనే అని భావిస్తున్నారు.

ఏదైనా కృష్ణలంకకు యీ ప్రమాదాలు తప్పటంలేదు. 1964లో పెద్ద ఎత్తున దహన కాండ ప్రారంభమయింది. 1965లో కూడ ఒక మారిరి ఎత్తున అగ్ని ప్రమాదం జరిగింది. అయితే 1964, 65లో కూడ ప్రమాదం గవర్నరుపేటకు అనుకొని ఉన్న కట్టకు సమీప వరుసలో యిండ్లు అహుతి అయాయి. ఈ వర్యాయం కృష్ణ మీద రైలు బ్రిడ్జికి సమీపంలో ఉన్న కట్టకు అనుకున్న ప్రాంతం దగ్ధమైపోయింది.

ఈ రాత్రి వారి కంత, కృష్ణానది యినుక 6 నే నిద్ర. రేపు ఉదయం మండి మిగిలిన యిండ్లలో మంటలు చెలరేగే గాడులలో పిల్లా జెల్లా, ముసలి ముతకా ఉండటంఎక్కడ పండుకోటం, తినటం, ఎక్కడ అని ఆందోళన చెందుతున్నారు. ఎవరి పిల్లల్ని, సామాన్లు వారు భద్రం చేసుకునే హడావుడిలో వారున్నారు. చుట్టు ప్రక్కలెక్కడా కృష్ణకు అనుకొని ఉన్న ప్రాంతమయినా వీటిచుక్క లేదు.

—:o:—

అగ్నిప్రమాదంలో 117 గుడిసెలు దగ్ధం

ఉయ్యాలవాడలో దుస్సంఘటన

హైదరాబాదు, మే 10: వరంగల్ జిల్లాకు చెందిన ఉయ్యాలవాడ గ్రామంలో మే 6వ తేదీన సంభవించిన అగ్ని ప్రమాదంలో 117 గుడిసెలు, మూడు పెంకుటిళ్లు దగ్ధమై పోయాయని తెలుస్తున్నది.

ఇక్కడకు అందిన వార్తలను బట్టి 55 వేల రూపాయిల విలువైన ఆస్తికి నష్టం కలిగిందని తెలుస్తున్నది.

—:o:—

శ్రీమతి పండిట్ ఆస్ట్రేలియా పయనం

న్యూఢిల్లీ, మే 10: ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆహ్వానంపై ఆదేశంలో పర్యటించటానికిగాను పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడిక్కడనుంచి విమానంలో బయలుదేరి వెళ్లారు.

అమెరికాకు చౌ ఎన్ లై హెచ్చరిక

పెకింగ్, మే 10: చైనా అణ్వస్త్ర ప్రయోగ వార్త క్రిందనే ఒకవేళ అమెరికా కనుక చైనాను ఎదుర్కొంటే రాగల యుద్ధానికి పరిస్థితి ఉండదనే చౌ ఎన్ లై పూర్వరుద్ధాటనను కూడా పీపుల్స్ డైలీ పత్రిక ప్రకటించింది.

చైనా తొలి యుద్ధాన్ని ప్రేరేపించదు కాని అమెరికా గనుక ఆ ప్రేరణ చేస్తే, ఎదుర్కొన్నట్లయితే తీవ్రంగా యుద్ధానికి దిగగలదని చౌ ఎన్ లై హెచ్చరించినట్లు ఆ పత్రిక ప్రకటించింది.

పాత్రధారికి యీ ప్రసంగాన్ని చౌ ఎన్ లై నెలరోజుల క్రితం చేశారు కాని అధికార పత్రికలో యిప్పుడు అణ్వస్త్ర ప్రయోగం కలిపి వేయాలనే ఉద్దేశంతోనే అది చేశారని అవసిస్తున్నది.

పాత్రాజ్యవాదుల దురాక్రమణ భయంగల దేశాలు ఏదైనా కావాలంటే తగు సహాయం చైనా యివ్వగలదని కూడా ఆ ప్రకటనలో నున్నది.

అమెరికా గనుక చైనాపై బాంబులు వేస్తే, ఎట్టి సంకోచమూ లేకుండా ఆసియాలో గం అమెరికా స్థావరాల మీదకు చైనా పటాలాలను పంపగలదని కూడా చౌ ఎన్ లై హెచ్చరించారు.

—:o:—

ఈ సంవత్సరాంతంలో విల్సన్ భారత్ రాక

లండన్, మే 10: బ్రిటిష్ ప్రధానిహరోల్డ్ విల్సన్, ఈ ఏడాది ఆఖరులో భారతదేశం సందర్శించగలరని, అధికారవర్గాలవారు నేడిక్కడ చెప్పారు.

ఎడతెరిపిలేని కార్యక్రమాలు ఉండటం వల్ల ఆయన అక్టోబర్‌లోగా భారత్‌కు రాజాలరని వారు అన్నారు. గత నెలలో బ్రిటన్ చర్చిన భారతప్రధాని అహ్వానంపై శ్రీవిల్సన్ భారత్‌వస్తున్నారు.

—:o:—

రొడీషియాపై మండలి సమావేశానికి విజ్ఞప్తి

సమితి కార్యాలయం, మే 10: రొడీషియా సమస్యను పరిశీలించేందుకు భద్రతా మండలి సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సమితిలోని ఆఫ్రిక దేశాలు కోరాయి.

పరిదవల్ల శ్రీశైలం ప్రాజెక్టుకు నష్టం

వరద తగ్గితేగాని చెప్పలేమని చీఫ్ ఇంజనీర్ ప్రకటన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాదు, మే 10: "ఇప్పుడు కృష్ణ వరదలో ఉంది. 20 అడుగుల ఎత్తు నీరు ప్రవహిస్తోంది. వరద తగ్గుతేనే కాని ఏమీ జరిగింది చెప్పటానికి లేదు. కాంక్రీట్ డాం దాని చైవున కట్టిన రాతి కట్ట కూడా భద్రంగానే ఉన్నాయనుకుంటున్నాను. వరదతీసేగాని ఎంత నష్టం జరిగింది చెప్పటానికి వీలు లేదు." అని శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. వి. సుబ్బారావు నేడు సాయంకాలం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ సెలవిచ్చారు.

7 వ తేదీన దిగువమానికట్ట, దగ్గర 538 అడుగుల ఎత్తు, 1477 క్యూసెక్కుల ప్రవాహం ఉన్నదని, 8 వ తేదీ సాయంకాలానికి గంటలకు దాని నీటి మట్టం 573 దాకా పెరిగి ప్రవాహం 2 లక్షల 8 వేల క్యూసెక్కులకు చేరుకుంటుందని అంచనా వేశారు. 9 వ తేదీ సాయంకాలానికి 571 వరకు ఈ నీటి మట్టం 9 గంటలకు 563.75 అడుగులకు తగ్గిందని, ఇకముందు ప్రవాహం నదిలో ఒకటన్నర వరదేనే 370 క్యూసెక్కులు ఉన్నదని చెప్పారు.

కిందికి కట్ట కొంత జారిపోయి ఉండవచ్చునని, పరదానంతేనే. కానీ డాంకు నంబరిందిన యంత్రాలు అని కూడా భద్రంగా తరలించబడినవని, వరద మూసివేసి ఏరాలు నోయడంవల్ల సిబ్బంది అహోరాత్రులు, కష్టపడి నష్టం లేకుండా చూశారన్నారు.

—:o:—

కొత్త రాష్ట్రాల నాయకత్వ సమస్య

పంజాబ్ నాయకులతో కాంగ్రెస్ అధ్యక్షుని చర్చ

న్యూఢిల్లీ, మే 10: కొత్తగా ఏర్పాటయ్యే పంజాబీ, హర్యానా రాష్ట్రాలలో శాసనసభ కాంగ్రెస్ పార్టీల నాయకత్వం, కొత్త ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల ఏర్పాటు మరియు పంజాబ్ నాయకులతో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ చర్చించారు.

కొత్తరాష్ట్రాలలో నాయకత్వానికి శ్రీయుతులు దర్బారాసింగ్, రిజాక్‌రామ్, చౌధురి రణబీర్‌సింగ్ ప్రభృతులు పోటీ చేయగలరని భావించబడుతోంది. నేడు శ్రీ కామరాజను కలిసికొన్నవారిలో వీరు కూడా ఉన్నారు.

పరిపాలన నిర్వాయకసంఘ నిర్దేశిక అందిన అనంతరం నాయకత్వ సమస్యను నిర్ణయించవచ్చునని శ్రీ కామరాజు చెప్పినట్లు తెలుస్తోంది.

బ్రిటన్ చే భారత్‌కు రు 22.67 కోట్లబుణం

ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, మే 10:

భారతదేశానికి బ్రిటన్ 170 లక్షల పౌనుల ఋణాలకు సంబంధించిన ఒప్పందంపై నేడు ఢిల్లీలో సంతకాలు జరిగాయి

1966—67 సంవత్సరానికి సహాయంగా మూడు రకాల ఋణాలను యిస్తానని బ్రిటన్ యిటీవల తెలియజేసింది. ఈ అప్పులలో మొదటి వాయిదాగా 170 లక్షల పౌనులు యిస్తుంది.

భారత దేశ ప్రధాన ఆర్థిక సమస్యల పరిష్కారానికిగాను బ్రిటన్ యీ ఋణాలను యిస్తానని తెలియజేసింది.

ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సి. ఎస్. కృష్ణమూర్తి, బ్రిటన్ తాత్కాలిక హైకమీషనర్ శ్రీ డేవిడ్‌స్కాట్ యీ ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈ170 లక్షల పౌనుల (రు 22.67 కోట్లు) లోను 1 కోటి పౌన్లు(రు 13.33 కోట్లు) లను భారతదేశం తన ఆర్థికాభివృద్ధికి అవసరమైన సామగ్రిని బ్రిటన్‌లో కొనుక్కొనేందుకు వినియోగిస్తారు. 40 లక్షలపౌను (రు.5.33కోట్లు)లను ఇంజనీరింగ్ పరిశ్రమలకు అవసరమైన సామగ్రి కొనుగోలుకు వినియోగిస్తారు. మిగిలిన 30 లక్షల పౌను (రు 4 కోట్లు) లను భాపాలోని భారీ విద్యుత్ ప్లాంట్లకి అవసరమైన విడిభాగాల, పరికరాల కొనుగోలుకు ఉపయోగిస్తారు.

ఈ కొత్త ఋణాలను 25 వర్షాలలో తీర్చాలి. ఏడు సంవత్సరాల వరకు మొదటి వాయిదాను చెల్లించవక్కరలేదు.

హర్షుని కాలంనాటి శిథిలాలు లభ్యం

బ్రహ్మశేర్ దక్షిణ తీరాన

కర్నూల్, మే 10: శ్రీ హర్షుని కాలం నాటి శిథిలాలు కురుక్షేత్రంవద్ద బ్రహ్మశేర్ నది రక్షణనిమిత్త లభ్యమైనాయి.

కురుక్షేత్ర సర్వార్థి సంఘం కొత్త ఘాట్‌లను నిర్మిస్తుండగా ఈ శిథిలాలు బయల్పడినట్లు అధికారికంగా ప్రకటించబడింది. వీటినిబట్టి ఆనగుల లోతు త్రవ్వాక బుద్ధుని కాలంలో పెద్ద పెద్ద బుటుకలలో నిర్మించబడిన ఘాట్‌లు అక్కడ ఉన్నట్లు తెలియవచ్చింది.

కాపీలేసు

ప్రతిరోజూ చెల్లినారు తొమ్మిదవ మరియు పదవ్యంతం కాలములో ఆంధ్రపత్రిక పేపర్లు, వార పత్రికలు మరియు బంతి మాస పత్రికలు పేజీలు పిన్నబడి లేదు, ఇవేవి గ్రామములోనే తపిని అమ్ముకోగోరారు కావలెను. మంచి కమీషన్ యివ్వబడును.

(సుమారు రు. 60లు పెట్టి, మరియు రు. 100లంపెట్టగా ప్రతి నెల సంపాదించవచ్చును.) మరియు ఉదయంపూటలు, సాయంత్రంపూటలు (పర్టిక్యులర్‌గా 25) ఇంటింటికి తిరిగే చదువుకున్న కార్యార్థులు కావలెను. మంచి ప్రతిఫలము యివ్

ఇంటుల పంచాంగం

శ్రీశాలివాహన శకం: వైశాఖ బహుళ అష్టమి తే. సం. మే 12 గురు వారం బహుళ అష్టమి: పూర్తి; శ్రవణం: 7.40; వర్జ్యం: ప 12.7 మొదలు 13.45 వరకు.

1966 సం. మే 13 శుక్రవారం బహుళ అష్టమి: ఉ 5.59; ధనిష్ఠ: 10.31 వర్జ్యం: సా. 6.35 మొదలు 23 వరకు.

ఆంధ్రపత్రిక

ప్రకటనలు యొక్కరించిన
[illegible] ద్యుప్రియము ఆవ మనలువకలను [illegible]
[illegible] పని చేయుకునికి
[illegible]లను పరమ ధర్మప్రతుములకెల్లన్.
(మహాభారతము)

శ్రీశాలివాహన శకం. వైశాఖ బ అష్టమి
గురువారం

11 పరిశ్రమలకు విముక్తి

—:o:—

లైసెన్సులు, పర్మిట్లు— వీటి పరిధిలోనుంచి ఒక్క ప్రజలకేగాక, ప్రభుత్వంకూడా ఇబ్బందులకు గురి అవుతుందనే తలంపుతో మరికొన్ని పరిశ్రమలకు విముక్తి కలిగించవలసి వస్తున్నది. వీటిని గుర్తించి దేశంలో ప్రతిపత్తులు పెరిగాక అధికార పరిధిలోకి వచ్చిన వాయనులుకూడా విమర్శలు చెయ్యడం జరుగుతున్నది. ఇప్పుడు కొన్ని కొన్ని సందర్భాలలో ఈ లైసెన్సింగ్ పద్ధతులు పరిశ్రమల అభివృద్ధికికూడా ప్రతిబంధకం అవుతున్నవి.

పరిశ్రమల స్థాపనలో, వస్తూత్పత్తి వ్యవహారంలో అవ్యవస్థ, తారతమ్య స్థితి ఏర్పడకుండా ఉండేందుకే ఈ లైసెన్సింగ్ పద్ధతులు మొదలైనవి. దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన అనంతరం, ప్రణాళికా పద్ధతి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన తర్వాత కొంతకాలం వరకు అవసరం కావచ్చు. కాని ఈ అభివృద్ధి నాథనలో ఒకానొక దశలో కొన్ని పరిస్థితులకు సంబంధించి కాకపోయినా, కొన్ని రంగాల పరిశ్రమలవరకైనా, ఈ లైసెన్సింగ్ నిబంధనలు ప్రతిబంధకమై, అభివృద్ధికి ఆటంకం కలుగుతూ వుంటాయి. అటువంటి పరిస్థితి దేశంలో ఏర్పడ్డం గమనించే కేంద్రప్రభుత్వం ఇప్పుడు ఒక 11 పరిశ్రమలను ఈ లైసెన్సింగ్ నిర్బంధాలనుంచి తప్పించింది.

మే 9 వ తారీఖున కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య ఇందుకు సంబంధించిన ఒక ప్రకటనచేస్తూ ఇప్పుడు లైసెన్సులతో నిమిత్తంలేకుండా చేయబడిన పరిశ్రమలేమో ప్రకటించారు. ఈ 11 పరిశ్రమలలోను కొన్ని ముఖ్యమైన పరిశ్రమలు ఉన్నాయి కొన్ని అంత ముఖ్యమైనవికావు. ముఖ్యమైన వాటిలో సిమెంటు, ఇనుము—ఉక్కు కేస్టింగులు, ఎలెక్ట్రికల్ మోటార్లు, వనస్ ఉల్క పాత్ మొదలైనవి ఉన్నవి

ఇప్పుడు పెట్టుబడిమార్కెట్ మందంగా వుంది. ఉత్సాహం లగ్గింది ఇందుకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, పరిశ్రమల స్థాపన విషయంలో ఆయా శాఖలు, నిర్బంధాల జడివ అధికంగాఉన్నందువల్లకూడా పెట్టుబడులు జాగ్రత్తతో కూడిన నిరాసక్తతతో ముందుకురావడం లేదు. ఈ విషయాన్ని ఇప్పుడు కాకపోయినా, ఇంకో విధంగా నైనా శ్రీ సంజీవయ్య తమ ప్రసంగంలో అజోదించారు "ప్రైవేటురంగంలో పెట్టుబడులు మందకొడిగా వుంటున్నాయి' అని ఆయన అన్నారు.

ఇప్పుడు ప్రైవేటురంగంలో ఈ మందకొడితనాన్ని లగ్గించి, తగు ఉత్సాహం కల్గించడానికి ఈ మినహాయింపులు ప్రకటించింది. శ్రీ సంజీవయ్య ప్రసంగాన్ని బట్టిమాత్రం, ఇది ప్రభుత్వం తలపెట్టిన విస్తృత కార్యక్రమానికి నాంది వాక్యంగా తోస్తుంది. ఇప్పుడు ప్రకటించిన ఈ నిర్బంధాల తొలగింపును గురించి ఒక సంవత్సరం అనంతరమో, రెండు సంవత్సరాల అనంతరమో పరిశీలన జరుగుతుంది. ముందు విధానాన్ని నిర్ణయించే టప్పుడు ఆ పరిశీలన నాంశాలు దృష్టిలో ఉంచుకోనబడతాయి అని శ్రీ సంజీవయ్య అన్నారు. అంతేగాక ఈ లైసెన్సింగ్ నిర్బంధాల తొలగింపు అనతి కాలంలోనే మరికొన్ని పరిశ్రమలకు కూడా అనువర్తింపచేయవచ్చునన్న సూచనకూడా శ్రీ సంజీవయ్య ప్రసంగంలో ఉంది ఇప్పుడు ప్రకటించిన ఈ జాబితా సమగ్రమైనది కాదని, ఈ జాబితాకు మరికొన్ని పరిశ్రమలకు చేర్చే సంకల్పంతో పరిశ్రమల (అభివృద్ధి రెగ్యులేషన్) చట్టం మెడ్యూల్డ్‌ను ప్రభుత్వం పరిశీలనచేస్తూ ఉంటుందనికూడా ఆయన అన్నారు. శ్రీ సంజీవయ్య సూచించినపద్ధతిలో ఈజాబితా విస్తృతంఅవుతున్నకొద్దీ దేశంలో పరిశ్రమలుకూడా త్వరితగతిని అభివృద్ధి చేయడానికి తగిన అవకాశం ఏర్పడగలదని ఆశించవచ్చు.

అయితే ఇక్కడ ఇంకో విషయంకూడాఉన్నది దేశంలో ప్రైవేటు రంగంలో పరిశ్రమల అభివృద్ధికి ఒక్క ఈ లైసెన్సింగ్ నిర్బంధాలేగాక పన్నుల భారం కూడా ప్రతిబంధకంఅవుతున్నది. ఫైనాన్సు బిల్లు ప్రతిపాదన సందర్భంలో ఆర్థికమంత్రికొన్ని రాహితీలను కల్పించినా, అందువల్ల పెట్టుబడి మార్కెట్‌లో పెట్టి ఉత్సాహం కల్గించే సూచనలు ఏమి కనిపించడంలేదు. అందువల్ల పరిశ్రమల అభివృద్ధికి వున్న ఇటువంటి నిర్బంధాలను తొలగించడమేగాక, పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి అనువుగా పన్నుల పద్ధతిలోకూడా కొంత సంస్కరణ అవసరంఅని తోస్తున్నది.

—:o:—

'రైలుప్రమాదాలకు అజ్ఞాతనాగాలు కారణం కాదట

సాయుధ దళాధిపతి ప్రకటన

కోహిమా, మే 10: అస్సాంలో యిటీలి రైలు ప్రేలుళ్లకు తాముగాని, తమ అనుచరుగాని బాధ్యులు కారని అజ్ఞాత నాగాల సాయుధ దళాధ్యక్షుడుమాన్‌అంగామ అన్నారు.

'జనరల్' అనీ, నాగా ఫెడరల్ ప్రభుత్వ సైన్యాధ్యక్షుడనీ చెప్పుకొంటున్న మాన్ అంగామ నేడు పత్రిక విలేకరులతో ప్రసంగిస్తూ విధ్వంస చర్యలు జరుపమని తాము ఎట్టి ఆదేశాలు జారీచేయలేదని పేర్కొన్నారు. అట్టి ఆజ్ఞాపత్రం ఒకటి జారీ చేశారని చేసిన ఆరోపణ అబద్ధం అని ఆయన ఖండించారు.

రైలు ప్రమాదాలతో అనేకమంది అమాయకులు చనిపోవటంవల్ల ఆయన వివరం వ్యక్తంచేస్తూ తాము కాల్పుల విరమణను పాటించమనే తమ వారికి పుత్రులు యిచ్చినట్లు పేర్కొన్నారు.

గత బుధవారం అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ఒక ప్రకటనచేస్తూ యిటీలి రైలు ప్రమాదాలు అజ్ఞాత నాగాల సాయుధ దళాధిపతి జారీ చేసిన ఉత్తర్వులు ఫలితంగా సంభవించినవేనని తమకు అందిన సమాచారం ఏలవ తెలుస్తున్నదని అన్నారు.

అజ్ఞాత నాగా వాయులు యీ వార్తలను ఖండించినప్పటికీ, సాయుధులపై వారికి అదుపు తప్పిపోయినట్లు స్పష్టంగా తెలుస్తున్నదని అస్సాం ముఖ్యమంత్రి అన్నారు.



రాజధానిలో నీటి ఎద్దడి

రాజధానిలో నీటి యెద్దడి సమూరుగా రెండేళ్లనుంచివాటాక్కిస్తూగాఉంటున్నది. వీప్రమవుతూ, ఈ ఏడు వున్నంత కొరత ప్రారంభమే వుండక, అయితే కాయేమ ప్రజలను చీకాకు కలిగిస్తూ, పెద్ద 'తలనొప్పి' సమస్యగా తయారవుతున్నదంటే అతిశయోక్తి లేదు. ముఖ్యంగా ఈ రెండాది మార్చి నెల నుంచి మండుటెండలు ప్రారంభమవగానే పరిస్థితి మరింతగా విషమించి పోయింది.

"ప్రజల గోడు ప్రభుత్వానికి వినిపించదా? అధికారులేం చేస్తున్నారు?" అని పౌరులు ప్రశ్నిస్తున్నారు. "మనం ఏ లోపమూ రాని వన్నము. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్లనుంచి నీరొస్తూనే వున్నది. మండేర వక్షకూడా ప్రారంభమయింది కదా. ఏదయినా చిన్నలోపం ఇక్కడో అక్కడో వుండకపోదు లెండి"— ఎన్నుడు పలకరించినా,అధికార వర్గాలలో వినవచ్చే సమాధానాలిలాగే వుంటాయి.

ఈ నీటి యెద్దడికిగల కారణా లేమిటో తెలుసుకొందామని, హైదరాబాదు వాటర్ వర్క్సు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరును కలుసుకున్నదే తడవుగా, "నేనేమి చెప్పలేను" అని ఆయన సమాధానమిచ్చారు. సరే ఇక, ఇతర మార్గాల ద్వారా సేకరించిన సమాచారం ద్వారా ఈ క్రింది వివరాలు లభించాయి.

జంటనగరాలలో సికింద్రాబాదుకు మాత్రం నీటిని సరఫరా చేసే బాధ్యత నగర కార్పొరేషన్‌పై వున్నది. హైదరాబాదుకు మాత్రం పబ్లిక్‌వర్క్సు శాఖ ఆధ్వర్యంలోనే నీటి సరఫరా జరుగుతున్నది.

నగర కార్పొరేషన్ ఇచ్చిన సమాచారం ప్రకారం సికింద్రాబాదులో వున్న 1,88,000 ల (1961 జనాభా లెక్కల) జనాభాకు 5318 ప్రజాబేటు (ఇళ్లలో) నంపులు, 453 పబ్లిక్ నంపులు వున్నాయి. ఒక కుటుంబ సభ్యుల సంఖ్య నగటున అయిదు వేసుకున్నా, సుమారుగా 26,600 మందికి నీటి సౌకర్యం వున్నదన్నమాట. పోగా, మిగిలిన 1,61,400 మంది 453 పబ్లిక్ నంపుల పైనే ఆధారపడాలి. 1961 జనాభా లెక్కల ప్రకారం 188 వేల జనాభా వుంటే, 1966కు కనీసం మరికొన్ని వేలయినా పెరిగి వుంటారని భావిస్తున్నారు. అంటే, ఎంత కాదనుకున్నా, దాదాపు 2వ్వర లక్షల మందయినా ఈరోజున సికింద్రాబాదులో నీటి కొరత యెదుర్కొంటున్నారన్నమాట. ఇక పోతే, సుమారుగా 50 వేలమంది జనాభా వున్న బతుకమ్మకుంట (నగర మేయరు శ్రీమతి సరోజినీదేవి నియోజక వర్గం), లాలాపేట, లాలగూడ, మెట్టుగూడ, సీతాఫల్‌మండి (క్రొత్తగా విస్తరించిన ప్రాంతం), బేగంపేట క్రొత్త ప్రాంతాలలో మంచి నీటి సౌకర్యం మృగ్యమంటే, నిజంగా ఈ రాజధాని నగర దుస్థితికి విచారించక తప్పదు.

సామాన్యంగా ప్రస్తుతం తలసరి నీటి అవసరం రోజుకు 40 గాలన్లు వుంటుందని అధికారుల లంచనా. అయితే జంట నగరాలలో వున్న 15 లక్షల జనాభాకు తలకు రోజుకు 33 గాలన్లు చొప్పున (మండేర వక్షకు అనంతరం) మొత్తం 490 లక్షల గాలన్లు సరఫరా అవుతుందని హైదరాబాదు వాటర్ వర్క్సు శాఖ తయారు చేసిన ఒక నివేదిక తెలుపుతున్నది. మండేరా వక్షకం పెంపుతో గత డిసెంబరులో ప్రారంభమయినా, సరిపోలించితే, తలసరిన 25 గాలన్లకు మించి లభించడంలేదని పలువురు వినియోగదారులు భావిస్తున్నారు. మండేరా నుంచి సరఫరా ప్రారంభమయ్యేవరకు సికింద్రాబాదుకు గండిపేట చెరువు నుంచి రోజుకు 30 లక్షల గాలన్లు లభించేది. పబ్లిక్‌వర్క్సుశాఖ ఆధ్వర్యంలో ఈ నీరు మాజీదుపల్లి పరకు చేరగానే లక్డీకపూల్ నుంచి నగర కార్పొరేషన్ కొనుక్కుని, దానిని సికింద్రాబాదులో అన్నిప్రాంతాలకు సరఫరా చేయాలన్నమాట. అయితే, మండేరా నుంచి వస్తుందని గండిపేట నుంచి వచ్చే నీటిలో 15 లక్షల గాలన్లు మేరకు వాటర్ వర్క్సుశాఖ తగ్గించింది. మండేరా నుంచి నగరానికి సరఫరా నిమిత్తం 35 మైళ్ల పొడవునా పబ్లిక్‌వర్క్సుశాఖ వేసిన 'పైపులైను' సమూరుగా పదిమైళ్ల నుంచి నగరం వరకు పైపులు పగిలిపోయి, నీటి వృథా అవుతూ వుంటుంది. ఈ లైను కొరకు సమూరు ఒకకోటి రూపాయలు ఖర్చు అయివుండవచ్చని అనధికార వర్గాలు భావిస్తున్నాయి. అటువంటప్పుడు కనీసం ఆ మొత్తంలో సగమయినా బుగ్గిపాలు అయిందా? తిరిగి ఇప్పుడు మళ్లీ కాంట్రాక్టర్లచేత పబ్లిక్‌వర్క్సుశాఖ ఈ పైపులైను మరమ్మతు పని చేయిస్తున్నదట! ఇటువంటి 'ఇంజినీరింగు'తో దేశం ఎన్నుడు ముందుకు పోతుందో!!

ఇక హైదరాబాదు నగరంలో సరఫరా సౌకర్యాల విషయం మొత్తం సమూరు 13 లక్షల జనాభాలో, 40 వేల కుటుంబాలకు ఇళ్లలో నంపులు వున్నాయి. పదిహేడు వందలు 'పబ్లిక్ నంపులు'న్నాయి. కుటుంబానికి సగటున 5 గురు చొప్పున, ఇళ్ల నంపుల వల్ల రెండు లక్షల మందికి నీటి వసతి వున్నదన్న మాట. పోగా, మిగిలిన 11 లక్షల మంది 1700 పబ్లిక్ నంపులపై ఆధారపడివున్నారు. అంటే, సగటున ఒక్కొక్క పబ్లిక్ నంపుపై 647 మంది ఆధారపడి బ్రతుకుతున్నారు! ఇకపోతే, ముషీరాబాదు, విద్యానగర్, నల్లకుంట, బాలాయణగూడ, చిక్కడపల్లి ప్రాంతాలలో నీటిసరఫరా విషయంలో ప్రజలు పడే బాధలు వర్ణనాతీతం.

ప్రస్తుతం నగరంలో వున్న నీటిసరఫరా స్థితి ఇదే. అమధ్య కిరసనాయిలు కోసం కొద్ది రోజులు ప్రజలు అర్ధరాత్రి 12 గం., ఒంటి గంట నుంచి దుకాణాల ముందు మకాము వేసినట్లు ప్రస్తుతం నగరంలో పబ్లిక్ నంపుల ముందు కావలా కాస్తున్నారు. ఇక ఇళ్లలో అయితే, రాత్రి వేళలో మూడు సార్లయినా నిద్రలేవాలి. (అప్పుడప్పుడూ మేఘాల మధ్య చంద్రుడిమాలి వస్తూపోతూ వుంటుంది నీటి ధార!). ఈ స్థితిని వదిలి, మండేరా రెండవ దశ నుంచి ఆదనంగా 250 లక్షల గాలన్లు లభిస్తుందనీ, 1981 వాటికి జనాభా 20 లక్షలు అయితే, అప్పటికి మూడవ దశ పూర్తయి, తలకు 40 గాలన్లు కూడా లభిస్తుందని అధికారులు అంచనాలు వేస్తున్నట్లు, వాటర్ వర్క్సుశాఖ రూపొందించిన పత్రం ద్వారా తెలుస్తున్నది!

ఇవన్నీ అటుంచి, అమధ్య కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వర్షం కురిపించే వారిని మంత్రిని చేస్తామన్నట్టు, నగరంలో వున్న నీటి కొరత పోగొట్టేవారిని మంత్రులను చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటిస్తే, బాగుంటుందేమో?

—సుందరం

అంతరిక్షంలో రెడియేషన్ ప్రవాహం:

అమెరికా పరిశోధనలు

అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం ఒకటి సూర్యునిచుట్టూ పెద్దవృత్త మార్గంలో తిరుగుతూ, అంతరిక్షంలో రేడియేషన్ ప్రవాహాల మార్గాలను తెలుసుకొని చిత్రీకరించింది అని గుర్తించటం ఇదే మొదటిసారి.

అమెరికన్ భౌతిక విజ్ఞాన శాస్త్రజ్ఞులసంఘం 47 వ వార్షిక సమావేశంలో పంగళవారంనాడు ఈ సంగతి వెల్లడించారు. చంద్రలోకానికివెళ్లే యాత్రికులు ఏ మార్గాన వెళ్లితే ఈ మృత్యు శక్తి బెడద లేకుండా ఉంటుందో నిర్ణయించడానికి ఈ ప్రవాహ మార్గాన్ని తెలుసుకొనటం అవసరం. భూలోకంలోనే రేడియో ప్రసారాలకు సంభవించగల అంతరాయాలను ముందుగానే చెప్పగలగటానికి కూడా ఇది తోడ్పడుతుంది.

సౌత్ వెస్ట్ యూనివర్సిటీ (దలాస్) పట్టభద్ర పరిశోధన కేంద్రంలో జగోళ పదార్థాల విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ కెనన్ టి. మెగ్రెగన్ ఈ విషయం వెల్లడించారు. అమెరికన్ "పయనీర్ 6" ఉపగ్రహం అంతరిక్షమార్గంలో దూసుకు పస్తున్న రేడియేషన్ గమనం బాదలను గుర్తించిందనీ,గంటకు గింబుకూ ఈ రేడియేషన్ ప్రవాహాల గతిలో వచ్చే మార్పులను ఈ ఉపగ్రహం గుర్తించిందనీ ఆయన చెప్పారు. ఈ రేడియేషన్ ప్రవాహాలు అయస్కాంత క్షేత్రాలలోకి గ్రుచ్చుకొన్నప్పుడల్లా వాటి ప్రవాహ మార్గాలలో మార్పు వస్తుంది.

సౌరజ్వాలలనేవి ఎప్పుడొచ్చినో ఒక కాలక్రమం లేకుండా సంభవిస్తుంటాయి. అయితే పుట్టుకొచ్చినప్పుడు చాలా ఉద్ధృతంగా సౌర గోళ ఉపరితలంమీద ప్రళయతాండవం చేస్తాయి. ఒక్కొక్క జ్వాల అంతరిక్షంలోకి కొన్ని వేల మైళ్లవరకు ప్రసరించి సిరకుటుంబం అంతటికి ప్రేలుడు తత్తిగల కాస్మిక్ కిరణాలను పంపుతుంటుంది. ఈ భూమిమీద వచ్చే తుపానువల్లనే సిరతుపానులు కూడా అంతరిక్షంలో హెచ్చుతగ్గుల వాతావరణ పరిస్థితులను తారుమారు చేస్తుంటాయి.

పయనీర్ ఉపగ్రహం 140 పౌనుల బరువుంది. దానిలో సౌర, అంతరిక్ష క్రియా పరిణతి గుర్తించగల శాస్త్ర పరికరాలు పెట్టి దానిని గత డిసెంబరు పదహారవ తేదీన ప్రయోగించారు.

ప్రగతి సాధనకు విదేశీ సహాయం

రాజ్యసభలో శ్రీ భగత్ ప్రకటన: దేశీయ వనరుల పెంపుదలకు కృషి సాగుతున్నట్టు వివరణ

న్యూఢిల్లీ, మే 10: ప్రగతిపథంపైపు పురోగమించి, పారిశ్రామిక లక్ష్యాలను సాధించేందుకు ఇంతకు ముందు ప్రణాళికలలోవలెనే, నాల్గవ ప్రణాళికలో కూడా విదేశీ సహాయం అవసరమని ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ వి. కె. భగత్ నిన్న రాజ్యసభలో ప్రవేశపెట్టిన ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చకు సమాధానం సందర్భంలో వివరించారు.

శ్రీ భగత్ తన ప్రసంగంలో ప్రభుత్వ విదేశీ సహాయ స్వీకరణ విధానం, ఎగుమతుల విధానాలను సమర్థించారు. దేశాన్ని ఇతరులకు అమ్మివేస్తున్నారని చెప్పేవారిని గురించి ఆయన ప్రస్తావిస్తూ, మనదేశం ఇతరులకు అమ్మబడేటంత చిన్నది కాదన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రైల్వేలు మినహాయించి కేంద్ర ప్రభుత్వం ఖర్చును సంబంధించిన 12 వేల కోట్ల రూపాయల ద్రవ్య వినిమయం బిల్లును రాజ్యసభ నిన్న ఆమోదించినది.

శ్రీ భగత్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, అంతరంగిక వనరులను పెంపొందించేందుకు మనం శాయశక్తులా కృషి చేస్తున్నట్టు, దేశంలోని వారు, బయటివారు అంతా గుర్తించారని, దిగుమతులు బాగా అగ్గించి వాటికి ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు చేసుకొంటున్నామని, అయితే స్వశక్తిపై ఆధారపడ గలిగేందుకు ఇంకా కొంతకాలం పడుతుందని, పార్టీని దృష్టిలో పెట్టుకొని విమర్శించేవారుకూడా ఈ దేశం అమ్మివేయబడుతుందని అనడం భాధ్యంకాదని అన్నారు.

ఎగుమతుల విధానాన్ని గురించి శ్రీ భగత్ ప్రస్తావిస్తూ, ప్రపంచంలో ఎగుమతుల సంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులను అవకాశంగా వినియోగించుకోవాలన్నది ప్రభుత్వం విధానమని, జాతీయ శ్రేయస్సుకు విరుద్ధంగా ఏమీ జరగలేదని, ప్రస్తుతం వున్న ధరకంటే తక్కువకు రైతుకు ఎగుమతులు లభ్యమౌతాయి. పంపిణీ, నర్పిసింగ్ విధానాలు మరింత పదునుగా వుంటాయని అన్నారు. ఎగుమతుల విషయంలో ప్రభుత్వం పారిశ్రామిక విధానానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నదన్న ఆరోపణ ప్రమాదం కాదని ఆయన చెప్పారు.

వ్యవసాయంలో ప్రస్తుత విభిన్న పరిస్థితిలో మార్పు తేవాలని, విడిభాగాలు, మరమ్మతులకు కొరతవల్ల పారిశ్రామిక ఉత్పత్తి ఎదిపోవాలన్న పరిస్థితిలో కూడా మార్పు తేవాలని ప్రభుత్వం కోరుతున్నదని ఆయన వివరించారు.

నాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో అవలంభించిన విధానం అభివృద్ధికి మాతవ మార్గమని ఇది ప్రస్తుత పరిస్థితిని మార్చదనేకాక రాబోవు సంవత్సరాలలో సత్వర అభివృద్ధి సాధనకు పునాదులు వేయగలదని ఆయన అన్నారు.

కుటుంబ నియంత్రణనుగురించి శ్రీ భగత్ ప్రస్తావిస్తూ, ప్రభుత్వం ప్రచారంవల్ల గ్రామీణ ప్రాంతాలలో కూడా కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి మంచి దోహదం లభించినదని, ఈ ఏడాది కుటుంబ నియంత్రణకు 15 కోట్ల రూపాయలు కేటాయించారని, ఇది గత సంవత్సరం కంటే దాదాపు రెట్టింపు అని తెలిపారు.

లేఖలు

సార్వత్రిక ఎన్నికలు: ప్రతిపక్షాల కర్తవ్యం

అయ్యా

జనరల్ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి భారత ప్రజానీకం వాలుగసారి తమ ఓటింగు హక్కును వినియోగించుకోవడానికి సిద్ధపడుతున్నారు. అదే ఉనాడు వోటర్లను ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఒక్కటే.

18 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్యం లభించినప్పుడు ఆ విధంగా సాగించిన కాంగ్రెస్ గడ్డెదించగలదా? ఎవరికి దేశాన్ని సంపూర్ణ సైనిక, భద్రతల పరిరక్షణకుంది లక్ష్యంగలదు? ఈ ప్రశ్నే దేశంలో ప్రతి ఓటరు ఎదుర్కోవలసివస్తున్నదు.

కాంగ్రెస్ పాలనలో అవినీతి, లంచగొండితనము విశ్వరూపం విదారం చెస్తున్నవనీ, ఆర్థిక అసమానతలు 1947 నాటి 1 : 110 నిష్పత్తినుండి 1 : 330 స్థాయికి చేరుకొన్నాయనీ, దేశంలో నూటికి 60 మంది నిర్భాగ్యులు రోజుకు 25 పైసలు మించని తలసరి నగటు ఆదాయంతో జీవనోపాధి బ్రతుకుతూ కాలం గడుపుతున్నారనీ, గత మూడు పంచవర్ష ప్రణాళికలకాలంలో పడుపువృత్తి మాత్రం బాగా వ్యాప్తిలోకి వచ్చిందనీ, దేశభూభాగంలో దాదాపు లక్ష చదరపు మైళ్లు చైనా—పాకిస్తాన్‌ల వశమైపోయిందనీ—

అందరూ అన్నుకొనేదే, అందరూ గర్జించేదే. కాని, ఎలా పీటిముడి విముక్తి? ప్రతిభారత పౌరుడిని పంచ మహాపాతకాలకు బలవంతంగా గురిచేస్తున్న కాంగ్రెస్ నిరంకుశ పాలనుండి ఎలా బయటపడేది? దేశంలో ప్రజలంతా కావాలని కాంగ్రెస్‌ను ఏటు నిచ్చి గడ్డెనెక్కిస్తే చేరేమాట. కాని, మెజారిటీ ప్రజలు కాంగ్రెస్‌కు వోటు చేయులేదనేది స్పష్టమైన సత్యం. గత మూడు ఎన్నికలలోనూ 1952, 1957, 1962 లలో—వోటర్ల మొత్తంలో శాతంలో పద్ధతి పోలింగు బూతులో వోట్లు వేసినవారే నూటికి 50 మంది. అందులో కాంగ్రెసుకు వోటువేసినవారు నూటికి 47 మందిలోపే. ఇది గత మూడు జనరల్ ఎన్నికలలో వెల్లడైన సత్యం. అంటే, ప్రజలలో నూటికి ఏ 23, 24 మందో వోటు వేసిన కాంగ్రెస్, నూటికి 26, 27 మంది వ్యతిరేకంగా వోటువేసినా, నూటికి 50 మందికిపైగా తమకు పట్టనట్లూరుకొన్నా గడ్డెనెక్కి పాలిస్తుండడమూ. ఇది ప్రత్యక్షంగా మైనారిటీ ప్రభుత్వమే, కాని మైనారిటీ వోటర్లలోనే మెజారిటీ సీట్లు కానున్న సభలో, కాంగ్రెస్ సంపాదించ గల్గుతోంది. దీనికారణం ఏమిటి?

కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోలవుతున్న వోట్లను అనంతాన్ప్రాంతీయ పార్టీలు పంచుకొంటున్నాయి. ప్రతీ రాష్ట్రాలు రంగంలో కొచ్చి వుంటున్నారు. కాంగ్రెస్ రాజ్యం పోవాలనే శక్తులు తమలో తాము పోటీ పడి, వోట్లు చీల్చుకోవడం ద్వారా కాంగ్రెస్ అధికారంలో కొస్తున్నది. అంటే, వారంతా ఏదీ ఆశిస్తున్నారో—ఆ కాంగ్రెస్ వోటమి ఆ పార్టీల స్వయం కృతాపరాధంవల్లనే అసాధ్యమవుతున్నది. ఈ వ్యతిరేక పక్షాలు తామంతట తాము విడివిడిగా కాంగ్రెస్‌ను వోడించజాలవనేది సత్యం. ఇందుకు బహుళ సంఖ్యలో పార్టీ లుండటమే కారణం. ఎన్నో కులాలు, మతాలు, భాషలు, వర్గాలు, జీవన విధానాలు, వృత్తి పద్ధతులు వ్యాప్తంలో వున్న మన లాంటి విశాల దేశంలో అధిక సంఖ్యాక పార్టీలుండటం సహజం కూడా. వీటి సంఖ్య తగ్గడం చాలా అవసరమే అయినా, కొంత వరకూ సార్వజనీయమైనా కూడా, మొత్తంమీద బహు సంఖ్యాక పార్టీల వునికి భారత దేశంలో అవసరమే అనిపిస్తుంది. ఇదే విధంగా, ఇంకా ఇంకా ప్రధానమైన పార్టీలు (1) స్వతంత్ర పార్టీ (2) కమ్యూనిస్టుపార్టీ (3) భారతీయ జనసంఘం (4) సంయుక్త సోషలిస్టుపార్టీ—

ఈ నాల్గు పక్షాలలో ఏ ఒక్కటీ దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ బలమైన పక్షంగా రూపొందలేకపోయినా ఈనాడు కాంగ్రెసు వీటిలో ఏదో ఒకదాన్ని దాటించుకోవడం ప్రభుత్వానికి తప్పనిసరి. అయితే ఒకటిలో ఏ ఒక్కటి ఆ శక్తిని సంపాదించుకోవడమూ కాంగ్రెస్ రాజ్యాన్ని సమర్థించుకోవడం దేశాన్ని ఏదో పనుకుంటుందే అనుకోవడం. ఆర్థిక, రాజకీయ, సైనికరంగాలలో ఏ ఇతర రాజకీయ శక్తీ దీటు బర్చలేని చరిత్రాత్మకమైన పతనాన్ని దేశాన్ని దిగజార్చిన విశిష్టత కాంగ్రెస్ కాంగ్రెస్‌పేలను దేశంలో ఒక్కరోజు అదవనం సాగితే, దేశం అధః పాతాళానికి మరింత దగ్గరయిందనటమాట. అయితేమార్గం ఏమిటి ఈ స్థితిలో, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలా ద్వారా కాంగ్రెస్‌ను దించడానికి కొన్ని ప్రత్యామ్నాయ పద్ధతులు సూచించబడ్డాయి.

(1) ఒక కనీస కార్యక్రమాన్ని ప్రతి కక్షా ఏవిధ ప్రతిపక్షాలతో కూడిన సంఘటన నిర్మించుకొని పోటీ చేయడం అంటే దాదాపు తాత్కాలికంగా ఒకే పార్టీగా రూపొందడం. ఇది ఏవిధ సిద్ధాంతాలు గల పార్టీల మధ్య అసాధ్యం. మనలోకమైన భిన్నత్వం స్వతంత్ర, సోషలిస్టు, కమ్యూనిస్టు, జనసంఘ పక్షాల మధ్య కనీసకార్య ప్రణాళిక సాధ్యం కాదు. ఈ పార్టీల మూల సిద్ధాంతాలను వేసి, తాత్కాలిక ప్రయోజనాలకై ఒకటిగా నిర్మించవ గల్గినా, అది కాంగ్రెసుకు అతుకుల బొంతే అవుతుంది. దీని ప్రయోజనం శూన్యం.

(2) వివిధ ప్రతిపక్షాల మధ్య ఏకాభిప్రాయం. దీని ప్రకారం ఏ పార్టీ కూడా సిద్ధాంత ప్రచారాన్ని, కార్య ప్రణాళికను లుక్కో పనిలేదు. కాగా ఎన్నికలలో కాంగ్రెస్ వ్యతిరేకంగా చేసే వోట్లన్నీ ఒక్కరికే కలగాలనే లక్ష్యంతో, ప్రతి నియోజకవర్గంలోనూ ఒకే ప్రతిపక్ష అభ్యర్థి పోటీచేస్తాడు. అభ్యర్థుల నిర్ణయంలో ఆ అభ్యర్థి లేక పార్టీ ఆ నియోజక వర్గంలో కాంగ్రెస్‌ను వోడించ గల్గడమనేదే ప్రధానమైనదిగా ఎంచుకోవాలి. ఆ దృష్ట్యా నిర్ణయించబడే పార్టీ కాని అభ్యర్థి కాంగ్రెస్‌తో నేరుగా ముఖాముఖి పోటీ చేయడం ద్వారా, నూటికి 50 పైగా వున్న కాంగ్రెస్ వ్యతిరేక వోటర్లు, తమలో తేడా లేకుండా ఒకే అభ్యర్థికి వోటు చేయగల్గుతారు. తద్వారా కాంగ్రెస్ వోటుకు సుకరం కాగలదు.

ఈ వ్యూహంలో కనీస కార్యక్రమం గానీ, భవిష్యత్తు మంత్రి వదవులు గానీ, ఎవరికీ లేదు. మన [illegible] అన్ని ప్రతిపక్ష పార్టీలు ఆలోచించి, అనువైన నిర్ణయాలు తీసుకొని కాంగ్రెస్ పాలనముండి, రాష్ట్రంలో కనీసం జిల్లాలనైనా విముక్తం చేయగలందుకు అవకాశాలకు ఏలుచేకూర్చగలరని, కేంద్రములోనూ మిగతా రాష్ట్రాలలోనూ, కాంగ్రెస్ మెజారిటికైనా జలాలు వదలగలరని నమ్మినాను.

సంబూరు సుబ్బారావు, ఎస్. ఎస్.
(గుంటూరు) రాష్ట్రకార్యవర్గ సభ్యుడు

* * *

హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయుల బర్తరఫ్

అయ్యా,

ప్రభుత్వమువారు సర్వశిక్ష ప్రాథమిక విద్య ప్రణాళికను 1965—66 విద్యా సంవత్సరంలో అమలు పరచియున్నారు. ఫలితముగా 1966—67 విద్యాసంవత్సరములో ప్రాథమికోన్నత మాధ్యమిక, సీనియరు బేసిక్ పాఠశాలలలోని 8 వ తరగతి ఎత్తివేయబడునని ప్రకటించియున్నారు. ఎనిమిదవ తరగతి ఎత్తివేయుటవలన కొంద ఉపాధ్యాయులను తగ్గించవలసి వచ్చి పరిషత్తుల, సమితుల యాజమాన్యం క్రింద పనిచేయు ఈ కోవకుచెందిన పాఠశాలలలోని ఉపాధ్యా

పేదవాడల అగ్నిప్రమాదాలు

(1 వ పేజీ తరువాయి)

...పూరిళ్లవుంచి సింహద్వారాలు మొద... పూడబెరికి సురక్షిత ప్రాంతాల్లో ...టుకొంటున్నారు. పేద ప్రజల దీనావస్థ ...దయ విదారకంగా వుంది.

ఒక ఇంటిలో ఒకటి రెండు రోజులలో ...వాసం జరగవలసివుంది. ఆ ఇంటిలోని వారంతా సురక్షిత ప్రాంతానికి చేరారు. ...రువుకూడా కాల్చగట్టున నిలబడివుంది.

పటకలో సందేహాలు

కృష్ణలంకగాక, యువ్వాల పట్టణంలో అరండల్‌పేట, బాప్టిస్టుపాలెం ప్రెజ్జానిపేట, చుట్టుగుంట కార్మికపురంలో కూడా అగ్నిప్రమాదం జరిగితే ప్రాణనష్టం సంభవించడంతో పట్టణ పౌరులలో భయసందేహాలు అలుముకున్నాయి. ప్రమాదాల వెనుక విద్రోహుల కుట్రవున్నదా? అనే సంశయం ప్రజలలో కలిగింది.

కృష్ణలంక, కృష్ణానదికి బందరుకాల్వకు మధ్య వున్నది. ఈ మధ్య ప్రాంతమంతా ఒక పెద్ద గొయ్యిగా పోల్కోనవచ్చు. ఇళ్లన్నీ దాదాపు గోతిలో నిర్మించినవే. అక్కడ వున్న దాళాలు, చేదులు మినహాయిస్తే, పూరిళ్లన్నీ వల్లపు ప్రాంతంలో నిర్మించబడినవి. రెండు గట్లమధ్య వున్న ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే, మంటలను ఆర్పడం దుర్భరమవుతుంది. వీధులలో అగ్నిమాపక శకటాలు వెళ్లడం దుస్తరమవుతుంది. చేలాది ప్రజలు నిస్సహాయస్థితిలో పరిస్థితి గమనిస్తున్నారు. వాటిని ఆదుపు చేయడం ఎవరికీ సాధ్యం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. వీటి ఎత్తడి దీనికి తోడయింది. ప్రజలు త్రాగటానికి మంచినీటికి కటకట పడుతున్నారు. ఈ స్థితిలో ఉన్నత్వ లేమ మంటలను ఎవరూ ఆదుపుచేయలేరనే అభిప్రాయం వర్ధిల్లి వ్యక్తమవుతుంది.

నీటి పట్టణంలోను, పరిసరాలలో పెనమలూరు, గుడివాడలు, పామర్రులోను ఘోర అగ్నిప్రమాదాలు సంభవించి తెల్లవారినా వాటి మంటలు ఎంతమాత్రం చల్లబడలేదు. తిరిగి ...వారం ఈప్రమాదాలు సంభవించడంలో ...లు జరుపివ్వాలి రయ్యారు.

ప్రమాద కారణాలను అధికారులు ...లా వెల్లడికాకపోయినా, ...పని చేస్తున్న పౌరులలో తీవ్ర భయాం... నెలకొన్నాయి. ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలోను పర్తికి సంస్థలలోను పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు ఈ ప్రమా... సంభవించడంలో ... ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిస్సహాయ పేద వర్గాలు నివసించే ప్రాంతాలలో ఎవరూ కన్నుమూయ లేదు.

కృష్ణలంకలో ఎలక్ట్రిసిటీ తీగలుకూడా దగ్ధమయ్యాయి.

—:o:—

విజయవాడలో విద్యుచ్ఛక్తి సరఫరకు ఆటంకం

విజయవాడ, మే 11: అగ్నిప్రమాదాల భీతితో విజయవాడలోని కొన్ని ప్రాంతాలకు నేటి మధ్యాహ్నం విద్యుచ్ఛక్తి సరఫరా నిలిచిపోయింది.

కైవన్ కాలువ దక్షిణవైపు గట్టు మీద వున్న 20 పాకలు తగులబడిపోయినప్పుడు ఆ పాకలప్పైగా వెళ్లిన "హైవర్" లైనులు వాటిమధ్యభాగం కరిగిపోయి, నేలపాలిపోయాయి. విద్యుత్ సరఫరకు ఆటంకం కలుగడానికి ఇదే కారణమని భావిస్తున్నారు.

బాప్టిసుపాలెంలో 300 ఇండ్లు దగ్ధం

(1 వ పేజీ తరువాయి)

భయానకంగా వుంది. బాప్టిస్టు పాలెం, ప్రెజ్జానిపేటలో చాలవరకు పాకలే. అంతా కూలినారీ చేసుకొని పొట్టపోసుకొనే బీదప్రజలే. వారిపైన అగ్నిదేవుడు ఆగ్రహించి, విజృంభిస్తూంటే, నిస్సహాయులై ఆ ప్రజలు ఆర్తనాదాలు చేయడంకంటె మరేమీ చేయలేకపోయారు.

ఒకవైపు తమకు వున్న కొద్దిపాటి వస్తువులను మగవారు బయట కాలవ్రక్కకు చేరవేస్తుంటే స్త్రీలు, పిల్లలు హాహాకారాలు చేస్తున్నారు. అంటే బయటచేరవేసిన వస్తువులను కూడా అగ్నిదేవుడు దక్కనీయలేదు. కాలుతున్న ఇల్లనుండి నిప్పురవ్వలు ఆ వస్తువులపైబడి అవికూడా అంటుకున్నాయి. పైగా మంటలు తమను వెన్నంటి తరుముకు వస్తుంటే, ఇక ఎక్కడి వక్కడే పడిరి, ప్రాణాలు దక్కిస్తేనేగదుకు మంటలకు దూరంగా పారిపోయారు.

మంటల వార్తలదానికి వచ్చిన అగ్నిమాపక దళాలు ప్రక్క కాలవలో నీటి గొట్టాలు పెట్టి నీరు చిమ్మడం ప్రారంభించాయి. కాని కాలవలో నీరు మోకాలిలోతుకూడా లేక, నీరు సరిగా అందక అగ్నిమాపక యంత్రాలు ఇబ్బందికి గురిఅయినా, మంటల వార్పేందుకు శాయశక్తులా యత్నించినప్పటికి, అగ్నిజ్వాలల ధాటికి ఇవి తట్టుకోలేకపోయినవి. మంటలు నీచ్చలవిడిగా వ్యాపిస్తూ గాలివాటులోపల ఉంటే ఆవైపుకు తిరిగిఒకఇంటినుంచి మరొకఇంటికి వ్యాపించి, బాప్టిస్టుపాలెం. ప్రెజ్జానిపేటలను చాలవరకు భస్మీపటలం చేసినవి.

అరండల్ పేటకి

(1 వ పేజీ తరువాయి)

ఎక్కడా లేకపోవడంలో అగ్నిమాపక దళంవారు నిస్సహాయులుగా నీలబడవలసి వచ్చింది.

ఏలూరురోడ్డుకు అటుఇటువున్నమంటలు చల్లారిపోతున్నాయనుకొన్న సమయంలో విజయవాడకు వైపన్‌కాలువ ఒడ్డున గల పాకలు అంటుకొన్నాయి. ఆ సమయంలో ఆగ్నేయదిశగానాలిపిస్తోంది. అందుచేత అవతల మండుతున్న ఇండ్లలోనుంచి రవ్వలు ఎగిరివెడితే ఆగ్నేయదిశగా ముందుకు వెళ్లాలి. ని గాలి ఎగువకు ఎలా వచ్చాయన్న సందేహం ప్రజలలో బాగా ప్రబలి పోయింది. ఇది యూదుచేతగా జరిగిన ప్రమాదంకాదని నమ్మవచ్చునని అందరూ అంటున్నారు.

కాలవ్రక్క యిండ్లవారు తమ సామానులను కాలవలోకి చేరవేసుకొన్నారు. అక్కడ 200 పూరిపాకలు నిమిషాలమీద కాలిపోయాయి. ఇదంతా చూసిన ఇతర పేటలలోని జనం భయపడిపోయి, తమ సామానులను అన్నింటిని వీధులలోకి చేరవేసుకొన్నారు.

అరండల్‌పేటలో ఒక ఇంటిలోని వారందరూ పాకగూరు వివాహానికి వెళారు. రులు, అందులోనిసామాను పూర్తిగా తగలబడిపోయాయి. మా యింటికి నిప్పంటుకొన్నది. పిల్లలు పొద్దుటగానే రండి బాబూ" అని రోడ్డుమీద నిలబడినవారిని బ్రతిమిలాడి వారితోను, మాఅమ్మ ఎక్కడుందో కనిపించిందా అంటూ ఏడుస్తున్న పిల్లలతోను ' అల్లా,' 'ఒదేవుడా ' అంటూ రోదిస్తున్న స్త్రీలతోను అరండల్ పేట అంతా శోకమయంగా వుంది.

న్యూఢిల్లీ, మే 10: కొచ్చిన్‌లోని చూతన మానె శుద్ధి కర్మాగారంనుంచి కోయంబత్తూరుకు మానె వస్తులు గొట్టాలు వెయ్యటానికి ఇండియన్ అయిల్ కార్పొరేషన్‌ను, హిందూస్థాన్ స్టీల్ సంస్థకు మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్లు అధికార పూర్వకంగా తెలుస్తున్నది.



మొన్న జరిగిన విజయవాడ బియ్యంవర్తకుల సంఘం 11 వ వార్షిక సమావేశంలో రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం.

భారత్‌లో ప్రత్తిభూములలో ఆహారం పండించుకోవాలి

అమెరికా సూచన: తమ దేశంనుంచి ప్రత్తి దిగుమతి చేసుకొనవద్దనని ప్రకటన

న్యూయార్క్, మే 11 :

భారత్‌లో ప్రత్తిపండించే భూములలో ఆహారపు పంటలు పండించి, అమెరికా దిగుమతులు ప్రత్తిని అవసరమైన మేరకు విదేశాలనుంచి కొనవలసిందిగా భారత్‌ను అమెరికా సూచించి నట్లు తెలుస్తున్నది.

ఈ సూచనను పరిశీలించగలనని భారత్ వాగ్దానం చేసిందని, అయితే ఈవిధంగా ప్రత్తి భూములను ఆహారపు పంటలకు మళ్లించడంవల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమయి, ఆహార స్వయం సమృద్ధిని సాధించలేకపోగా భారత్ వస్త్రపరిశ్రమకు తీవ్రమైన హాని కలిగిస్తుందన్న ప్రాథమిక అభిప్రాయాన్ని వ్యక్తం చేసిందని తెలుస్తోంది.

అమెరికా వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఫ్రీమన్ అమెరికన్ కాంగ్రెస్ వ్యవసాయ సంఘం సమావేశంలో శాంతికోసం ఆహార కార్యక్రమం, భారత్‌కు ఆహార సన్నాయి గురించి వివరిస్తున్నపుడు మొదట ఈ సూచన వచ్చింది.

అమెరికాలోని ప్రత్తిసంజీ ప్రాంతాలకు చెందిన ఒక సభ్యుడు అమెరికాకు మిగులు ప్రత్తి చాల కలదని, కాని పి.ఎల్. 480 పథకంక్రింద మిగులు ఆహారధాన్యాలను మాత్రమే సప్లయిచేస్తున్నదని, ప్రత్తి విస్తారంగా పండించే భారత్‌వంటి దేశాలు తమ ప్రత్తిభూమిని ఆహారధాన్యాల ఉత్పత్తికి మళ్లించి, అమెరికానుంచి ప్రత్తి దిగుమతి చేసుకొనేటట్టు చేయాలని సూచించారు.

మార్చి 30 వ తేదీన అధ్యక్షుడు జాన్సన్ అమెరికన్ కాంగ్రెస్‌కు ప్రత్యేక ఆహార సహాయంపై సందేశం పంపుతూ, భారత్‌కు ఆహారధాన్యాలతోపాటు 3 లక్షల నుంచి 7 లక్షల బేళ్లవరకు ప్రత్తి పంపవలసిందిగా సూచించారు. ఈ సూచనను అమెరికన్ కాంగ్రెస్ స్థూలంగా ఆమోదించింది.

భారత్ ప్రత్తిదిగుమతిపై సంప్రతింపులు ప్రస్తుతం కొనసాగుతున్నవి.

—:o:—

పేటెంటు విధానం పరిశ్రమల అభివృద్ధికి దోహదకారిగాలేదు

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు విమర్శ

న్యూఢిల్లీ, మే 9—పేటెంట్సు (నవరణ) బిల్లు క్రింద ఒక లైసెన్సుదారు ఒక పేటెంటు హక్కుకు సంబంధించిన మందును స్వయంగా తయారు చేసుకోవాలంటే పేటెంటుదారుకు చెల్లించవలసిన రాయల్టీ నిర్దేశించటంలో ప్రభుత్వ పరిశ్రమకు, ప్రయివేటు పరిశ్రమలకు మధ్యబేదం పాటించాలని డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు అన్నారు. ప్రస్తుతం ఈ బిల్లు పార్లమెంటు ఉభయ సభల సంయుక్త పరిశీలక సంఘం ముందు వుంది. ఈ నవరణ బిల్లు క్రింద రాయల్టీ మొత్తం ఉత్పత్తి వ్యయంలో 4 శాతం (నవ్వులకు లోబడి) మించరాదని, "ప్రాసెస్ పేటెంట్లు"కు మాత్రమే పేటెంటు పొందే హక్కు పరిమితమైనందువలన ప్రజలకు ఉత్పత్తి చేసే లక్ష్యం వుండటం వలన, లాభాపేక్ష లేనందువలన ప్రభుత్వ పరిశ్రమలకు "ప్రాసెస్ పేటెంట్లు"కు రాయల్టీ చెల్లించటం అతి కష్టం అయిపోతున్నదని డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు అన్నారు. అవ్యవధిల వర్తకంతో సంబంధంవున్న ప్రభుత్వ పరిశ్రమలవిషయంలో కొంత ప్రత్యేక వైఖరి అవలంబించాలని డాక్టర్ రావు అన్నారు.

ఇండియన్ పార్లమెంటరీ అండ్ స్టాటిస్టిక్ కమిటీ వార్షిక సమావేశంలో డాక్టర్ రావు ప్రసంగించారు.

భగవను, ఉక్కు మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్, విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. కొఠారీ, భారతీయ వైద్య సంఘం అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాశ్, సమావేశంలో ప్రసంగించారు. పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహించారు.

దేశీయమైన ఫరములు తయారుచేసే పేటెంట్లు సంఖ్య చాల పరిమితం అని డాక్టర్ రావు అన్నారు. విదేశీ యాజమాన్యంలో వున్న ఫరములు పేటెంట్లు తయారు చేస్తే, వాటి విషయంలో ఇక పరిశోధన కృషి నిర్వహించబడినట్లే అవుతుందని అన్నారు. ఉత్పత్తుల పేటెంటు విధానం దేశీయాంగ పారిశ్రామికాభివృద్ధికి దోహదకారిగా వుండేట్టు లేదని ఆయన అన్నారు.

—:o:—

ఉద్యోగులు-ఉద్యోగాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 5 : ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వి. పి. రామారావు జి.ఎ.ఎస్.కు 33 రోజులు సెలవు మంజూరుచేశారు.

* * *

సెంచాయిత్‌రాజ్ శాఖలో ప్రభుత్వ సహాయ కార్యదర్శి శ్రీ వి. గోవిందరావుకు 42 రోజుల సెలవు మంజూరుచేశారు.

* * *

కర్నూల్ రెంబి అసిస్టెంటు సిక్యూరిటీ శాఖ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ జి. రామారావుకు డి. 3.5.66 నుండి 29 రోజుల సెలవు మంజూరుచేశారు.

* * *

శ్రీ ఎస్. మేములను శ్రీ అనంతయ్య స్థానానికి సహకార సంఘాల అదనపు రిజిస్ట్రార్‌గా నియమించారు.

x x x

ప్రకాశం జిల్లాలో శ్రీ జి. సూర్యనారాయణ రావును రెవెన్యు అసిస్టెంటు కలెక్టరుగా నియమించారు.

* *

కృష్ణాజిల్లాలో శ్రీ జి. సూర్యనారాయణ రెవెన్యు అసిస్టెంటు కలెక్టరుగా నియమించారు.

చేనేత పరిశ్రమలో ప్రతిష్టంభన

ప్రభుత్వం రిబేటు చెల్లించని ఫలితం కోటయ్య ప్రకటన

ఏలూరు, మే 10 : "ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు యివ్వవలసి ఉన్న రిబేటు మొత్తం రు. 40 లక్షలను ప్రభుత్వము చెల్లించని కారణముగా, పెట్టుబడి తగ్గి, పండలకొలది చేనేత సహకార సంఘాలు వాటి సభ్యులకు పనిచెప్పజాలని దుస్థితిలో పడ్డాయ"ని ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఒక ప్రకటన చేశారు.

ఆయన ఇలా పేర్కొన్నారు :

"చేనేత సహకార సంఘాలు వాటి వస్త్రాలు అమ్మకములపై వినియోగదారులకిస్తున్న రిబేటును వెన్వెంటనే ప్రభుత్వం చెల్లించవలసి ఉంది. కాని గత 15 మాసాలలాయె రిబేటును చెల్లించకపోవడం కారణముగా చేనేత సహకార సంఘాల పెట్టుబడి తరిగిపోయి, సభ్యులకు పని యివ్వడం మానివేస్తున్నాయి. చేనేత సహకార సంఘాలకు రిజర్వు బ్యాంకు సమకూర్చిన ఋణం 90 లక్షల మించిలేదు. అందులో 40 లక్షలకు పైగా ప్రభుత్వమునుండి రావలసిన రిబేటు రూపములోను, మిగిలిన 50 లక్షల పెట్టుబడి రూపములోను ఉన్నందున ప్రాథమిక సంఘాలు పనిచేయక మూసివేసే స్థితి ఏర్పడింది. అందుకు తోడుగా చేనేత వస్త్ర వ్యాపార హెచ్చుదనము కూడా ప్రారంభమైంది. రెక్కాడితేనే డొక్కాడటం కష్టం. అందులోను పనిలేకపోతే చేనేత పరిశ్రమికుల స్థితి యే విధంగా ఉంటుందో వూహించుకోవచ్చును.

కావున చేనేత సహకార సంఘాలకు ఇవ్వవలసి ఉన్న 40 లక్షల రూపాయల రిబేటును ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుచున్నాము."

చందాదారులకు మనవి

మీరు పంపు మనియార్డర్లు మాకు చేరుటకు వారము రోజులు పైన కావచ్చును కాన దయచేసి మీచందా గడువు తీరకముందే సొమ్ము మాకు పంపునట్లు పంపకోరుచున్నాము.

ఉత్తరము వ్రాయునపుడును, చందా సొమ్ము పంపునపుడును చందా నెంబరును తప్పకి తెలపకోరెదము. చందా పంపుముల రేటు కింది పేర్కొనినాము.

దినపత్రిక

	విజంటుద్వారా రూ. పై	పోస్టుద్వారా రూ. పై
ఒక సంవత్సరం	38.00	46.00
ఆరు మాసాలు	19.00	23.00
మూడు మాసాలు	9.50	11.50
ఒక మాసం	3.25	3.85

ఆంధ్రసచిత్ర వారపత్రిక

ఒక సంవత్సరం	18.20	19.25
ఆరు మాసాలు	9.10	9.62
మూడు మాసాలు	4.55	4.80

నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు } మేనేజర్. ఆంధ్రపత్రిక

వివిధ రంగాలలో పరిశీలకి బృందాలు

పరిపాలనా సంస్కరణల సంఘం చే ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 10: శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షతలో వున్న పరిపాలనా సంస్కరణల సంఘం అనేక రంగాలలో పరిశీలక బృందాలు ఏర్పాటుచేయాలని అలోచిస్తున్నది. ప్రయోజన పరిశ్రమల అస్థికాభివృద్ధి, ప్రజాపాలన రవాణా, ప్రభుత్వరంగం లోని సంస్థలలో పుర్యోగుల నియామకం, అభివృద్ధి పథకాలు, క్రమశిక్షణ నిబంధనావళి, ప్రభుత్వ సంస్థలలో సిబ్బందిపని అనే అంశాలపై యీ పరిశీలక బృందాలు పరిశీలన జరుపుతాయి.

కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాలు, విదేశీ వారకం, వాణిజ్యం, ప్రభుత్వ యంత్రాంగం, మొదలైన అంశాల గురించి కూడా యీ బృందాలు పరిశీలన జరుపుతాయి.

పరిపాలనా సంస్కరణల సంఘం ప్రస్తుతం మంత్రులతోను, ప్రణాళికా సంఘ సభ్యులతోను, సుప్రీంకోర్టు న్యాయమూర్తులతోను, అనధికారులతోను సంప్రదింపులు జరిపింది.

పనులలోను, అధికారులలోను, సంప్రదింపులు జరిపి ప్రజాభిప్రాయసేకరణకై యీ, సంఘం మహారాష్ట్ర, మైసూరు, మద్రాసు ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్, పంజాబ్ ప్రదేశ్ రాష్ట్రాలలో జూన్, జులైలలో పర్యటించగలదని భావిస్తున్నారు.

ఈ సంఘానికి నివేదికలు సమర్పించి కొన్నవారు మే 25 లోపల సంఘానికి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

తెనాలి పరిసర ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు

1 వ పేజీ తరువాయి

దొడ్డిగుడిపేడు.గా దాటి కిలారు వెంకట్రామయ్య సువిశాలమైన ఆవరణలో ప్రవేశించి యింటిని, గడ్డివాములను, పశువుల పాకను సమూలంగా నాశనం చేసింది. ఒక పొగాకు బ్యారన్‌కు కూడా కొంత నష్టం చేసింది. ఆ యింట్లోనే తన పెదనాన్నగారి కూతురు, కొడుకు, భార్య, అత్త, ఒకమనుమరిస్త్రీ అగ్నికి ఆహుతి అయిపోయారు. బొమికలు తప్ప ఏమీ కనపడటం లేదు.

నిన్న మధ్యాహ్నం 2—30 గంటలకు అయిపోయిన నిప్పు యింకా చల్లారలేదు. గడ్డివాములు తగలడుతూనే వున్నాయి. ఈ ఉదయం మళ్లీ ఒక గడ్డివాము రెండు యిళ్లు అంటుకున్నాయి. మూడు అగ్నిమాపక శకటాలు అక్కడ వున్నాయి. కాని వాటి వుపయోగం అంతగా కనపడలేదు. కాలవలో వున్న నీరు పట్టుకొని అంటాలు సమకుర్చుతున్నారు. పట్టణ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఎస్. వి. నరసింహులు దర్యాప్తు జరుపుతున్నారు. ఒకే రోజు యిన్ని చోట్ల అగ్నిప్రమాదాలు జరగటం గురించి ఆంధ్రపత్రికా ప్రతినిధి అడగ్గా "అనుకోకుండ జరిగిన సంఘటనలే" అని జవాబు చెప్పారు. ఆ గ్రామంలోని ఒకకాఫీహోటల్‌లో ఈ విషయం చర్చిస్తూ కొందరు "ఏ యింట్లో నుంచైనా నిప్పు బయలు దేరితే ప్రమాదం అనుకోవద్దుగాని ఎవరైనా పెట్టకపోతే గడ్డివాములో పుంటలు ఎలా బయలు దేరుతాయి" అని అడుగుతున్నారు.

జిల్లాపరిషత్ హైస్కూలు ఉపాధ్యాయుడు శ్రీ కె. వి. నారాయణరావు ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ 'రెండు రకాలుగా వార్తలు ప్రచారంలో వున్నాయి. కేవలం ప్రమాదమే అని ఒకవాదం. కాదు ఎవరైనా కావాలని పెట్టింది అని ఒకవాదం' అన్నారు. హరిజనవాడలోపలుంటూ ప్రక్కగ్రామంనుండి నిమ్నజాతి వారు వార్తనిస్తున్నారట గ్రామానికి తిరిగివచ్చిన ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థి శ్రీ ఐ. వీరభద్రరావు "నిర్నిమిత్తం, నిరాధారం, భగవంతుడా నీవెక్కడ" అని కాలిపోయిన సంఘటనలు అనుకొని వున్న చెట్టుక్రింద నుంచుండిన మనకొని ప్రార్థన చేస్తున్నారు. ఆ ప్రక్కనుంచే వున్న పొలాల వెంబడ్యు ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ "మనుషులాడుకుంటుంటేనే వస్తాయి. ఈ ఘటనలు ఎవరూ సరుగత్తివచ్చే అవకాశాలు యిల్లు ఎదేమోయిందే. సరే సెట్టిపుచూరు" అన్నారు. ఇంత సంభవించినా కొందరు అనుమానంతో ప్రభుత్వం ఏం చేస్తుందని? అని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. గ్రామ ప్రజలు ఎవరూ అర్థం చేసుకోలేక పోతున్నారు.

వచ్చిన మాజీ శాసనసభ్యుడు శ్రీ గుత్తా రాజారావు "అధికారులుమాత్రం ఏం చేయగలరు" అని వారిన్నారు.

ఈ రోజు మళ్లీ యిక్కడ కృష్ణలంక, ఏలూరురోడ్డు, అరండల్ పేట, పెజ్జోనిపేట, బాప్టిస్టుపాలెం మొదలగు ప్రాంతాలలో ప్రమాదాలు జరగటంతో అక్కడికి వచ్చిన పోలీసు రెవెన్యూ అధికారులను "వీళ్లవల్ల ఏం లాభం బాబూ? అంతా అయింతర్వాత శవ పంచాయితీకి వస్తారు" అని నిందించారు. లెక్కలుతీసుకుంటున్న పత్రికా ప్రతినిధులను కూచి "మీరు తాటికాయలంత అక్షరాలతో వేసినా మాహోషమనేవాళేలేరు" అన్నారు. పట్టణంలో ఏమూలచూచినా యీరోజు యిదే వార్త. ఎక్కడచూచినా హాహాకారాలు, ఏడ్పులు పెడబ్బలు "దహనకాండ మళ్లీ ప్రారంభమయింది. పట్టణమంతా చుట్టు పెట్టేస్తోంది"అని ప్రజాసామాన్యం ఆందోళన పడుతున్నారు.

నిన్నటిరోజు "ఇది కేవలం ప్రమాదవశాత్తు జరిగిందే" అని గాఢ విశ్వాసంతో వున్న పోలీసు అధికారులు యీరోజు మళ్లీ ప్రారంభమయ్యేసరికి కొంచెం ఆనుమానంలో పడ్డారు.

—:o:—

నాగాలాండ్ శాంతి సంఘం తిరిగి ఏర్పాటు

శ్రీమతి లక్ష్మీసేన్ సభ్యత్వం కోల్పోయిన సభ్యులు వృష్ణిచౌధురీలకు సభ్యత్వం

దిమాపూరు, మే 10 : బాప్టిస్టు చర్చి కౌన్సిలు నాయకులు నేడు తిరిగి ఏర్పాటు చేశారు.

నాగాలాండ్ శాంతి పరిరక్షణ సంఘం సభ్యులలో నాగాలాండ్ శాంతి పరిరక్షణ సంఘం ఏర్పాటు చేశారు. మే 11

నాగాలాండులో శాంతి కృషికారులు చిత్తశుద్ధితో సాగించవలసిందని ఈ నాటి ఏటా ఆకులు ఒక తీర్మానంలో లభికారులను, నాగా సోదరప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ క్రిందివారు ప్రభుత్వం సభ్యులుగా నియమించ... ఎస్. ఎస్. ఎల్. సి. వారితో సంఘం ఏర్పాటు జరిగింది.

ఒకప్పటి మాజీ ప్రధానమంత్రి శ్రీ సభ్యసాచి చౌధురి, మాజీ ... ఉన్నారు. విదేశాంగ మంత్రి శ్రీమతి లక్ష్మీసేన్, ఒక విశ్రాంత జడ్జి, హైకోర్టుబార్ కౌన్సిల్ మాజీ ప్రెసిడెంటు వంచాయత్ శ్రీ సుభాష్ అగ్జిక్యూటివ్ ... ఇంజినీరు ... నాయకులు అని, వెల్లడించారు. ఈ సమావేశంలో అజ్ఞాత నాగా నాయకులు పాల్గొన్నారని, వారు ... కౌన్సిల్ వాగ్దానాలు ... ఆఫీసర్లకు తమకు శాంతి సంఘం ఏర్పాటు ... చేశారు.

—:o:—

కోట పంచాయితీ సమితి పంచమ సమ్మేళనం

మంత్రి శ్రీ శివరామ ప్రసాద్‌చే ప్రారంభం

కోట, మే 12 : నెల్లూరు జిల్లా కోట పంచాయితీ సమితి పంచమ సమ్మేళనము (మేళా)నకు చిట్టమూరులో ఆరోగ్యశాఖా మాత్యులు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ శనివారం తేదీన ప్రారంభోత్సవము చేసారు. మేళా సందర్భమున ఏర్పాటు చేయబడిన ప్రదర్శన శాలలకు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు ప్రారంభోత్సవం గావించిరి. చిట్టమూరులో కొత్తగా నిర్మించబడిన శ్రీ గణపర్తి చినబుచ్చి నాయుడు మెమోరియల్ సమితి ప్రాథమిక పాఠశాల నూతన భవనమునకు శ్రీ శివరామ ప్రసాద్ ప్రారంభోత్సవము జరిపిరి.

శ్రీ వై. శివరామప్రసాద్, శ్రీ జె. వి. నరసింగరావుగారలకు పూర్తి వెంటనే కోట సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చిట్టమూరు సర్పంచ్ శ్రీ గణపర్తి మార్కండేయ నాయుడు గారలు స్వాగతమిచ్చి పూలరథముపై మేళతాళాలతో పూలగేంపు చేసిరి. సర్వాంగకము. వలన కొంత యిబ్బంది కల్గినప్పటికిని, విద్యుచ్ఛక్తి అలంకరణ, బాణసంచా కాల్పులు శోభను కూర్చినవి.

ఈనాడు సరిత్తు సభ్యుడు శ్రీ పాన్పులూరు పిరభాకర రెడ్డిగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. చిట్టమూరి పంచాయితీ సర్పంచ్ శ్రీ గణపర్తి మార్కండేయనాయుడు గారు మాట్లాడుతూ, చిట్టమూరులో ఉన్న ఆయుర్వేద వైద్యశాలను రెగ్యులర్ ఆలోపతిక్ డిస్పెన్సరీగా మార్చాలని, అనువత్రి భవన నిర్మాణమునకు ముప్పైలక్ష గ్రాంటు మంజూరు చేయాలని, చిట్టమూరులో వస్త్ర సేదుపు పనులకు విద్యుచ్ఛక్తిని విస్తరింపచేయాలని విజ్ఞప్తి చేసిరి. కోట సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు మాట్లాడుతూ, కోటలోని లోకల్ ఫండ్ డిస్పెన్సరీని ప్రభుత్వ అనుబంధిగా మార్చాలని, లుంబ్ పేషంట్ వార్డులకు అదనపు గదులు నిర్మించాలని, ఆపరేషన్ థియేటరు నిర్మించాలని, లేడీ డాక్టరును నియమించాలని, చందోడులో విద్యుచ్ఛక్తి సబ్ స్టేషన్ నెలకొల్పాలని, గూడూరు తాలూకాలో ఎక్కువ గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలనీ కోరిరి. గూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ తుమ్మూరు కుమారస్వామిరెడ్డి గారు మాట్లాడుతూ, నాయుడు పేటలోని లోకల్‌ఫండ్ డిస్పెన్సరీని ప్రభుత్వ అనుబంధిగా మార్చాలని, వెంకూరులో రెగ్యులర్ ఆలోపతిక్ డిస్పెన్సరీ నెలకొల్పాలని, గూడూరు, కురుగొండ, నాయుడుపేట, ఎల్లాం ఫీడ్కాలకు విద్యుచ్ఛక్తిని ఎక్కువగా విస్తరించేయాలని వెంకటగిరి సమితి అధ్యక్షులు శ్రీ వెలుగోటి గోపాలకృష్ణ యాచేంద్రగారు మాట్లాడుతూ వెంకటగిరి తాలూకాలో గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఎక్కువగా విస్తరింపచేయాలని కోరిరి.

సూళ్లూరుపేట సమితి ఉపాధ్యక్షుడు శ్రీ యం. పెంచురంగారెడ్డి మాట్లాడుతూ తాలూకా సూళ్లూరుపేట తాలూకా మద్రాసు రాష్ట్రానికి అనుకొని ఉన్నదని, అందువలన మద్రాసురాష్ట్రంతో సమానంగా సూళ్లూరుపేట తాలూకాకో విద్యుచ్ఛక్తి, రోడ్లు అభివృద్ధి చెందాలని కోరిరి. సూళ్లూరుపేట సమితిలో రెండవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును దొరవారి సత్రం గ్రామములో నెలకొల్పాలని కూడా శ్రీ పెంచురంగారెడ్డి కోరిరి.

నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని యితర జిల్లాలతో పోల్చి చూచినట్లయితే నెల్లూరు జిల్లాలో చాలా తక్కువ గ్రామాలకు మాత్రం విద్యుచ్ఛక్తి అభించినదని, నెల్లూరు జిల్లాలో ఎక్కువ గ్రామాలకు విద్యుచ్ఛక్తి విస్తరింప చేయాలని, బుచ్చిరెడ్డిపాలెం, నాయుడుపేట, కోట గ్రామాలలోని లోకల్ ఫండ్ డిస్పెన్సరీలను ప్రభుత్వం వెంటనే స్వాధీనము చేసుకోవలెనని అర్థించిరి.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు యిలా వుపన్యసించిరి: "ప్రజా సహకారము లేనిదే ప్రజాస్వామ్యంలో ఏ పని కూడా జయప్రదంగా జరుగదు. అవిద్యను, అనారోగ్యమును, అవినీతిని, దారిద్ర్యమును నిర్మూలించుటకు ప్రజా సహకారము మిక్కిలి అవసరము. నెల్లూరు జిల్లాలో వెనుకబడిన తాలూకాలైన దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాలకు విద్యుచ్ఛక్తిని ఎక్కువగా విస

శాంతికోసమే చైనా అణ్వస్త్ర పరీక్ష

చౌ-ఎన్-లై వింతప్రసంగం: అణ్వస్త్రాలతో బెదిరించి లొంగదీసుకోబోమని ప్రకటన

పెకింగ్, మే 11 :

ఇతరులను బెదిరించి లొంగదీసేందుకు చైనా ఎన్నడూ అణ్వస్త్రాలను ప్రయోగించబోదని ప్రధాని చౌఎన్‌లై నిన్న హామీ ఇచ్చారు.

ఆత్మరక్షణే చైనా అణ్వస్త్రాలను సంపాదించడంలో ముఖ్యోద్దేశమనీ, దాని అంతిమ లక్ష్యం అణ్వస్త్రాలను నిర్మూలించడమని చైనా ప్రధాని అల్బేనియా ప్రభుత్వ ప్రతినిధివర్గంగౌరవార్థంఏర్పాటైన విడ్కోలు విందులో చెప్పినట్టు సమాచారా వార్తాసంస్థ తెలియజేసింది.

థెర్మోన్యూక్లియర్ పదార్థాలుకల మానవ అణ్వస్త్రాన్నిచైనాప్రయోగించిన విషయంపై వివరాలను ఆయన తెలుపలేదు. ఈ అణ్వస్త్ర పరీక్ష చైనా భద్రతకు, ప్రపంచ శాంతికి తాలుమ్యుపైనదని ఆయన అన్నారు. చైనా అణ్వస్త్రాలను సంపాదిస్తున్నా,గుడ్డిగా వాటిపైనే నమ్మకం పెట్టుకోదని, తాము ఇతరులనుండి అణ్వస్త్రాలు బెదిరింపునకు లొంగబోమని, ఇతరులను బెదిరించి లొంగదీసేందుకు ఎన్నడూ అణ్వస్త్రాలు ఉపయోగించబోమని ఆయన ప్రకటించారు. అణ్వస్త్రాలను ముందుగా చైనా ఎన్నడూ ప్రయోగించబోదని ఆయన అన్నారు.

శాంతికాముక ప్రజలు, దేశాలన్నీ కలసి పనైక్యంగా కృషి చేసినట్లయితే అణ్వస్త్ర యుద్ధాన్ని నివారించవచ్చునని, అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధించవచ్చునే నమ్మకం తనకు కలదని ఆయన చెప్పారు.

రష్యా, అమెరికాలు రెండు అణ్వస్త్రాలతో బెదిరిస్తున్నట్టు ఆయన ఆరోపించారు.

సోవియట్ "సిద్ధాంత విద్రోహులు" అమెరికా సామ్రాజ్య వాదులతో పొత్తు కలసి అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధం ఒప్పందానికి యత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. తమ అణ్వస్త్ర గుత్తాధిపత్యాన్ని పరిరక్షించుకుగుదేశాలు ఆణచివేసి, సోవియట్ రష్యా సహకారం ద్వారా ప్రపంచపై తమ ఆధిపత్యాన్ని పెంచుకోవాలన్న కలలను సఫలం చేసుకోవాలన్నదే వారి లక్ష్యమని [illegible] అణ్వస్త్ర పరీక్షలు చేపట్టాలనే అవసరమైన [illegible] మేరకు, పరిమితంగా అణ్వస్త్ర పరీక్షలు జరపడం కంటే వేరేమార్గం లేదని ఆయన పేర్కొన్నారు.

పెకింగ్ పత్రికలలో ప్రముఖంగా ప్రచారం

పెకింగ్, మే 11 : చైనా థెర్మోన్యూక్లియర్ పరీక్షను గురించి నిన్న పెకింగ్‌లోని వార్తాపత్రికలన్నీ పతాకశీర్షికలతో ప్రముఖంగా ప్రచురించినవికాని, శాస్త్రజ్ఞులు సాధించిన దానిని గురించిన వివరాలు ఏమీ ఇవ్వలేదు.

ఈ పత్రికలలో చైనా మూడవఅణ్వస్త్ర ప్రయోగాన్ని గురించిన సమాచారం మాత్రమే వున్నది కాని ఫొటోలు కాని, వ్యాఖ్యలు కాని ఏమీ లేవు. చైనా అధికారులు ఈ పరీక్ష ఎంత శక్తివంతమైనదీ కూడా తెలుపలేదు.

పెకింగ్ అంతటా బహిరంగ స్థలాలలో వోటీనుబోర్డులమీద చైనా విజయవంతంగా మూడవ అణ్వస్త్రాన్ని ప్రయోగించినవార్తను గురించి తెలుపుతూ పెద్దపెద్ద పోస్టర్లు అంటించారు.ఫ్యాక్టరీలలో ఈ విషయం ప్రకటించబడింది.

సంతోషాతిశయంతోవున్న కమ్యూనిస్టు అధికారం 'పీపుల్స్ డెయిలీ' ప్రత్యేక సంచికను ప్రధాన వీధులలో పంచిపెట్టారు. ఆనందకోలాహలంతో వున్న చైనీయులు రహదార్లపై నడుచుతున్న తమకు అణ్వస్త్రపరీక్షను గురించి అదురుతతో చెప్పినట్లు కొందరు విదేశీ దౌత్య ప్రతినిధులు చెప్పారు.

దక్కరాజ్యసమితి, మే 11 : పీపుల్స్ చైనా మూడవ అణ్వస్త్రాన్ని ప్రయోగించడం శోచనీయమని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న వ్యాఖ్యానించారు.

ఆయన ప్రతినిధి ఒకరు ఒక ప్రకటనను పత్రికా విలేకరులకు విడుదలచేస్తూ, సమితి దృష్ట్యాను, మానవసంక్షేమం దృష్ట్యాను అణ్వస్త్ర పరీక్ష శోచనీయమని ఉథాంట్ పేర్కొన్నారని తెలిపారు.



10 వ తేదీ మధ్యాహ్నం సంభవించిన అగ్నిప్రమాదం ఫలితంగా 910 ఇళ్లు పడ్డమైపోయి మొండిగోడలతో భీభత్సంగా కన్పిస్తున్న పెసమలూరు గ్రామం దృశ్యం

ప్రపంచబ్యాంకునుండి నేరుగా మార్కెట్‌ధరలు పరిశ్రమలకు ఋణాలు

ప్రభుత్వ హామీపై లభించే అవకాశాన్ని పరిశీలించాలని పబ్లిక్ ఎకౌంట్సుకమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, మే 10

పరిశ్రమకు అవసరమైన ఋణాలను పరిశ్రమలు ప్రభుత్వపు హామీపై నేరుగా ప్రపంచబ్యాంకునుండి పొందే వీలును గురించి కేంద్రప్రభుత్వం పరిశీలించాలని యాభై నాల్గవ నివేదికలో పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ సిఫార్సు చేసింది దీని వలన ప్రభుత్వపు పని ఒత్తిడి కొంత తగ్గుతుందని ఆ నివేదికలో పేర్కొన్నారు.

ప్రణాళికా సంఘంలో సహా ఆర్థికశాఖ, ఆహార వ్యవసాయశాఖ, సమాజాభివృద్ధి సహకార శాఖ, దేశ వ్యవహారాలశాఖ, పరిశ్రమలు ఇనుము ఉక్కు, లోహాలు, కార్మిక వ్యవహారాలు, పునరావాసం, సరఫరా, సాంకేతిక రవాణా, గృహ నిర్మాణ శాఖలకుసంబంధించిననివేదికలను సంయుక్తాధ్యక్షుడు శ్రీ మొరార్జీ నేడు లోక్‌సభకు సమర్పించారు.

ప్రభుత్వం మధ్యవర్తిగా వ్యవహరిస్తేనే తప్ప ప్రపంచ బ్యాంకు ఋణాలు మంజూరు చేయని సందర్భంలో ప్రభుత్వం అ ధనాన్ని ప్రభుత్వ సంస్థలకు ప్రయివేటు సంస్థలకూ సరసమైన షరతులతో పంపిణీ చేయాలని ఈ సంఘం సిఫార్సు చేసింది.

బ్రిటన్‌లోని ఒక సంస్థతో చేసుకొన్న ఒప్పందం ప్రకారం వస్త్రుల ధరలను సరి చేసేందుకు 23 నెలల కాలాన్ని వ్యయంచేయటాన్ని (1956 సెప్టెంబరునుండి 1958 నవంబరు మధ్యకాలంలో) ఈ సంఘం విమర్శిస్తూ ఈ ఆలస్యానికి ఆర్థిక శాఖ చెప్పిన కారణాలు ఆమోదయోగ్యంగాలేవని తెలిపింది.

[illegible] మార్పులని ఈ సంఘం సూచిస్తూ ధరలను సరిచూసే పద్ధతిలో ఇంకా తీవ్రతరమైన చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడింది.

నాటో రక్షణ విషయం రష్యాకు అగమ్యగోచరం

నిరాయుధీకరణ సమావేశంలో అమెరికా ప్రతినిధి స్పష్టీకరణ

జెనీవా, మే 10 : అణ్వాయుధములనుంచి నాటో రక్షణ ఎత్తుగడల విషయంలో అమెరికా సోవియట్ ఆమోదం కోసం అర్థించటం జరుగలేదని నేడు అమెరికా నిక్కచ్చిగా ప్రకటించింది.

17 రాజ్యాల నిరాయుధీకరణ నెలరోజులు వాయిదాపడేముందు తుదిసమావేశంలో అమెరికా ప్రధాన సంప్రదింపుల నిర్వాహకుడు శ్రీ విలియమ్ సి. ఫాస్టర్ మాట్లాడుతూ, "నాటో కూటమికి బయటవున్న సోవియట్ యూనియన్‌కుగాని మరే ఇతర దేశాలకు గాని, నాటో అంతరంగిక సంబంధాలలో తల దూర్చటం ఉచితంకాదు" అని అన్నారు.

అమెరికా తన మిత్రదేశాలతో అణ్వాయుధ విస్తరణకు సంబంధంలేని అణ్వస్త్రసంబంధమైన రక్షణ ఏర్పాట్లు చేసుకోవాలని కాంక్షిస్తున్నదని చెప్పారు. దీనివలన అణ్వాయుధాల నుంచి రక్షణ విషయంలో తమకు బాధ్యతాయుతం, అర్థవంతం అయిన పరిస్థితి ఏర్పడగలదని ఆయన వక్కాణించారు.

నాటో పశ్చిమ జర్మనీలకు వ్యతిరేకంగా రెండు సంవత్సరాల సోవియట్ యూనియన్ ఉద్యమం యూరప్‌లో సోవియట్ వైదేశిక విధాన లక్ష్యాలను సాధించుకోటానికిమాత్రమే ఉద్దేశించబడినది అని శ్రీ విలియమ్ సి. ఫాస్టర్ అన్నారు. అణ్వాయుధాలవిస్తరణ నిరోధానికి వచిష్మమైన పద్ధతి కుదుర్చుకొనుటకు అమెరికా దృఢసంకల్పంతోను, చురుకుగాను కృషి చేయగలదని ఆయన అన్నారు.

"నాటోకూటమిని బలహీనపరచుటకు ఐక్యతనడకుండా వుండేందుకు తగుజాగ్రత్త వహించక చేయబడిన ప్రయత్నాలవలన మేము నిరుత్సాహం పొందం. మా సంకల్పాలను పూహాపోహలను వక్రంగా చిత్రించేవారి మోసాలవలన మా మార్గం వదిలిపెట్టం" అని ఆయన స్పష్టం చేశారు.

సోవియట్ ప్రతినిధి శ్రీ అలెక్సీ ఎ. రోష్చిన్ ప్రపంచపరిస్థితిని కొంతవరకు ప్రతిబింబించేవిధంగా సమావేశం ఎటూ తేలని స్థితిలో వాయిదాపడుతోం దన్నారు.

అమెరికా నాటోలో అమెరికా మిత్రదేశాలు అభివృద్ధిని నిరోధించివనిఅన్నారు. ప్రపంచ సమస్యలకు, నిరాయుధీకరణకు జరిగే ప్రయత్నాలనువియత్నాంలో అమెరికా దురాక్రమణ పర్యవసానాన్ముంచేసినవని అన్నారు.

అయితే సమావేశం పూర్తిగా నిష్ప్రయోజనం కాలేదని ఆయన అన్నారు. అలోచించదగిన కొన్ని ప్రతిపాదనలు చేయబడినవనీ, పర్యవసానాలు ముఖ్య వేదాభిప్రాయాలు వెలువడ్డనవని ఆయన అన్నారు.

హైదరాబాదు

హైదరాబాద్, మే 11: కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	—
2. పసి జొన్నలు	—
3. పచ్చ జొన్నలు	—
4. పసుపు	110—125
5. కందులు	89—90
6. ఎర్రకందులు (చిన్నవి)	75—80
7. పెసలు	95—100
8. మినుములు	90—98.50
9. అంకలు	
10. శనగలు	123—126
11. ఉలవలు	68—69
12. బెల్లము	48—60
13. మిర్చి	360—390
14. చింతపండు	11[illegible]—165
15. ఉల్లిగడ్డ	15—24.50
16. గోధుమలు	135—150
17. ఎర్ర గోధుమలు	120—125
18. మక్క గోధుమలు	120—125
19. కుసుమలు	126—128
20. నువ్వులు	215—225
21. ఇలాతి పలుకు [illegible]	170—185
22. ఇలాతిపలుకు [illegible]	230—235
23. [illegible]	138
24. [illegible]	72
25. మంచిమానె	45—00
26. పెద్ద కంది పప్పు	113—115
27. చిన్న కంది పప్పు	104—105
28. మినపప్పు	122—125
29. పెసరపప్పు	132—134
30. శనగపప్పు	
31. పిరిశనగపప్పు	112—114
32. అంకపప్పు	
33. ధనియాలు	265—278
34. ఇలాతికాయ	145—155

వెండి మార్కెట్

హైదరాబాద్ మే 11 : సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్. హైదరాబాద్, పోస్ట్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 360—00
2. వెండి 10 గ్రాములు రు. 3—70

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, మే 11.

వెండి కిలోగ్రాం	రు. 371—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—75

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలోగ్రాములు రెడీ రు. 435—00

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాములు	రు. 158—00

ఆముదం

100 కిలోగ్రాములు

తిరువత్తూరు	రు. 315—00

కొబ్బరినూనె

క్వీలన్ ఎం. ఎస్.	రు. 82—50
ఆలోన్	రు. 82—00
రాజా	రు. 82—00

వేరుశనగపిండి

72 కిలోల బస్తా	రు. 42—00

రైళ్లలో ప్రేలుడు ప్రమాదాలు

షిల్లాంగ్, మే 11: గతనెలలో ఈశాన్య సరిహద్దురైల్వేలో జరిగిన రెండు ప్రేలుడ్య ప్రమాదాలకు కారకులైన వ్యక్తులను పట్టి శిక్షించటానికి అస్సాం పోలీసులు భారీఎత్తు కృషి ఆరంభించారు. లుమ్డింగ్, దిమాపుర్‌లో జరిగిన ఈ ప్రమాదాల్లో మొత్తం99మంది మృతిచెందటం, 200కుపైగా గాయపడ్డం జరిగింది.

గతనెల 29 వ తేదీన మణిపూర్ రోడ్డు రైల్వేస్టేషను విశ్రాంతిగదిలో అధికశక్తి వంతమైన 45 పౌండ్ల విదేశీయారి బాంబును వుంచిన వ్యక్తిని పట్టుకోటానికి కూడా తీవ్రప్రయత్నాలు జరుగుతున్నవని ఒక అధికార ప్రతినిధి సి. టి. ఐ. నిలిఖరికి తెలియజేశారు. నాగాలాండ్‌తోనూ అన్ని సరిహద్దుప్రాంతాలను ఇందుకోసం గాలింపులు జరుగుతోందని ఆయన తెలిపారు.

అరబ్ రిపబ్లిక్‌కు రష్యా ఆర్థిక సహాయం

ఏయిరో సభలో శ్రీ కోసిగిన్ వాగ్దానం

బిరూట్, మే 11 :

ఆర్థిక, సాంఘిక పురోగతిని సాధించడంకోసం అరబ్ రిపబ్లిక్, సోవియెట్ యూనియన్ సహాయం పైనా, ముద్దతు పైనా ఆధారపడవచ్చునని సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ గతరాత్రి హామీఇచ్చారు

కయిరోలో గతరాత్రి జరిగిన విందులో అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ చేసిన ప్రసంగానికి జవాబిస్తూ శ్రీ కోసిగిన్ పైవిధంగా హామీఇచ్చారు.

శ్రీ కోసిగిన్ ప్రసంగం రేడియోలో ప్రక్కడ విన్పించింది.

అరబ్ రిపబ్లిక్‌లో సంభవించిన విస్మయాత్మకమైన మార్పులవల్ల ప్రపంచంలో దాని ప్రతిష్ఠ ఇనుమడించినదని శ్రీ కోసిగిన్ అన్నారు.

1956 లో (సూయజు సంక్షోభం సమయంలో) ఈజిప్టులో ఏర్పాజరయిన్న పొందిన దురాక్రమణదారులకు విరుద్ధంగా కూడా తప్పకుండా అదేగతి పట్టగందని ఆయన చెప్పారు.

ఉత్తరవియత్నాం విధానానికి, దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సంఘటనకు తమ మద్దతు గలదని ఆయన అన్నారు. సామ్రాజ్యవాదులు తమ లక్ష్యాలను విస్తరింపజేసుకోవడానికి కుట్రలు పన్నుతుంటారని, దాని విస్ఫోటాత్మకమైన పురోగతిని వారు నిరోధించజాలరని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యంకోసం పోరాటం జరిపే వారందరికీ తమ పూర్తిమద్దతు వుంటుందని ఆయన ప్రకటించారు. మూ య జ సైత్రైపాక్షిక దురాక్రమణ జరిగినప్పుడు లెబనాన్, జోర్డాన్‌లలో అమెరికా, బ్రిటన్ సైనిక జోక్యం సంభవించినప్పుడు, ఆసియలో వున్న దేశాలను సోవియట్ యూనియన్ అభివృద్ధినిరోధక దేశాలు ప్రయత్నిస్తున్నా ఆదుకొన్న దన్నారు.

అధ్యక్షుడు నాసర్ మాట్లాడుతూ, ప్రపంచంలోని వివిధప్రాంతాలలో ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితిని తమకు అనుకూలంగా ఉపయోగించుకొనడానికి సామ్రాజ్యవాదదేశాలు, యని ఆరోపించారు.

ఆఖరుకు అమెరికాలో కూడా సంచలనాన్ని కల్గించిన వియత్నాం ప్రజల పోరాటాన్ని ఆయన ప్రశంసించారు.

భారత్—పాకిస్తాన్ పోరాటాన్ని ముగింపజేయడంలో సోవియట్ యూనియన్ జరిపిన కృషిని ఆయన శాఘించారు.

భువనేశ్వర్, మే 10: ఒరిస్సాలో తిరుగబాటు కాంగ్రెసువారులు స్థాపించిన కొత్త పార్టీకి "జనకాంగ్రెస్" అని నామకరణం చేసినట్టు ఆ పార్టీ నాయకుడు శ్రీ పవిత్ర మోహన్‌ప్రధాన్ ప్రకటించారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

హాట్ డిగ్రీలు వున్నది.

ఏయిర్ ఇండియా అధికారులపై ప్రభుత్వం [illegible]

ప్రభుత్వం వెనుకాడదని సంజీవరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, మే 10—ఏయిర్ ఇండియా ఉన్నతాధికారులపై పద్నాలుగు ఆరోపణల విషయంలో ప్రభుత్వం ఏ చర్యలనుకూడ నిష్పక్షపాతంగా తీసుకోవడానికి వెనుకాడదని లోక్‌సభలో పౌర విమానయాన మంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇవ్వాలి.

ఆయా అధికారులపై చర్య తీసుకునే ముందు ఆరోపణలు ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించాలని శ్రీ రెడ్డి అన్నారు.

శ్రీ మధుదండవతే తదితరులు అడిగిన ప్రశ్నలు పరంపరకు మంత్రి సమాధానం చెప్పారు.

ఏయిర్ ఇండియా జనరల్‌మేనేజర్‌లేదా అధికారులపై కొందరు పార్లమెంటు సభ్యులు దగ్గరినుండి ఆరోపణలు కొన్ని మంత్రికి అందినవా? అని శ్రీ దండవతే అడిగారు.

ప్రభుత్వ సంస్థల విచారణ సంఘం అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలిస్తున్నదని సహాయ మంత్రి శ్రీ పూనాచా తెలియజేశారు.

కాకినాడ పారిశ్రామిక ప్రదర్శనమం

తప్పక వచ్చి చూడండి!

తేది 12-5-66 సాయంత్రము 5 గంటలకు

గౌ॥ డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి

(ఆంధ్రప్రదేశ్ ఆర్థిక & పరిశ్రమల మంత్రి)

గారిచే ప్రారంభింపబడును.

కాకినాడ, ఆంధ్రప్రదేశ్ } మీర్ జా అన్వర్ బేగ్, కన్వీనర్, డైరక్టరీ & స్పెషల్ ఆఫీసరు, కాకినాడ మునిసిపాలిటీ

టన్నేజీక్లబ్బు రైతుల సభ

ఈ నెల 12 వ తారీఖున గురువారము 3-30 గంటలకు భీమవరము డబ్ల్యు. జి. బి. కాలేజీలో శ్రీ రామకృష్ణ సభాభవనములో పశ్చిమ గోదావరిజిల్లా టన్నేజీక్లబ్బు ఆధ్వర్యమున కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాల రైతుల ఇష్టాగోష్ఠి సమావేశము జరుగును. ఈ సమావేశమునకు శ్రీ వార్ల వెంకటేశ్వరరావు, (ఎం. పి.) అధ్యక్షతన వహించెదరు. సాయంత్రం తైచుంగ్‌నేటివ్ I సాగును గురించి చర్చలు జరుగును. పలువురు అధికార, అనధికార ప్రముఖులు పాల్గొనెదరు. ఈ చర్చలో రాబోయే పంటలో ఎంత సాగు ఏవిధముగా చేయవలసినదీదు, అందుకు కావలసిన విత్తనం, ఎరువులు, రుందులు వగైరా విషయములపై కూలంకషముగా చర్చించి [illegible] చేసే పాల్గొన ప్రార్థన.

9—5—1966. కార్యదర్శి.

మే 21

మాటీతో విడుదల

విడుదల తేది మార్పు

అనివార్య కారణములచే లోగడ ప్రకటించినటుల యీ నెల 12 వ తేదీన విడుదల చేయజాలనందులకు విచారించుచూ యీ నెల 21 వ తేదీన విడుదల చేయబడునని తెలియపరచుటకు సంతసించుచున్నాము.

మొదలైన [illegible] స్వాతంత్ర్యము వచ్చి [illegible] తరం, ప్రణాళికా పద్ధతి [illegible] వృద్ధి కార్యక్రమాలను ప్రా[illegible] ంచిన తర్వాత కొంత[illegible] పాటు అవసరం కావచ్చు. [illegible] ఈ అభివృద్ధి సాధనలో ఒకాల్లయ్యగాని కొన్ని దశలో కొన్ని పరిస్థితులకుమూడున్నర సంబంధించి కాకపోయినా, కొన్నిప్రాంతాలకాల పరిశ్రమలవరకైనా, ఈ లైసెన్సింగ్ నిబంధనలు ప్రతిబంధకమై, అభివృద్ధికే ఆటంకం [illegible] అవుతూ వుంటాయి. అటువంటి పరిస్థితి దేశంలో ఏర్పడ్డం గమనించే కేంద్రప్రభుత్వం ఇప్పుడు 11 పరిశ్రమలను ఈ లైసెన్సింగ్ నిర్బంధాలనుంచి తప్పించింది.

మే 9 వ తారీఖున కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య ఇందుకు సంబంధించిన ఒక ప్రకటనచేస్తూ ఇప్పుడు లైసెన్సులతోనిమిత్తం లేకుండా చేయబడిన పరిశ్రమలేమో ప్రకటించారు. ఈ 11 పరిశ్రమలలోను కొన్ని ముఖ్యమైన పరిశ్రమలు ఉన్నాయి కొన్ని అంత ముఖ్యమైనవికావు. ముఖ్యమైన వాటిలో సిమెంటు, ఇనుము—ఉక్కు కేస్టింగులు, ఎలెక్ట్రికల్ మోటార్లు, వనస్ అల్కహాల్ మొదలైనవి ఉన్నవి

ఇప్పుడు పెట్టుబడిమార్కెట్ బాగుండడంగా వుంది. ఉత్సాహం రగ్గింది ఇందుకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, పరిశ్రమల స్థాపన విషయంలో ఆయా శాఖలు, నిర్బంధాల బదిన అధికంగాఉన్నందువల్లకూడా పెట్టుబడులు జాగ్రత్తతో కూడిన వాహనంతో ముందుకు రావడం లేదు. ఈ విషయాన్ని ఇప్పుడు కాకపోయినా. ఇంతో విధంగా సైనా శ్రీ సంజీవయ్య తెలుపు

కోహిమా, మే 10 : రైలు ప్రేలుళ్లకు తాము గాని బాధ్యులు కారని తిరుగుబాటు సాయుధ దళాధ్యక్షుడుమూకీంగాంగు అన్న 'జనరల్' ఆనీ, నాగా ఫెడరల్ ప్రభుత్వైశ్వర్యక్షుడనీ చెప్పుకొంటున్న మాంగాంగు నేడు పత్రిక విలేకరులతో ప్రసంగిస్తూ విధ్వంసకర చర్యలు జరుపమని తాము ఎట్టి ఆదేశాలు జారీచేయలేదని పేర్కొన్నారు. అట్టి అఘాయిత్యం ఒకటి జారీ చేశామని వేసిన ఆరోపణ అబద్ధం అని ఆయన ఖండించారు.

రైలు ప్రమాదాలతో అనేకమంది అమాయకులు చనిపోవటంపట్ల ఆయన విచారం వ్యక్తంచేస్తూ తాము కాల్పుల విరమణను పాటించమనే తమ చరిత్ర పత్రర్యులు యిచ్చినట్లు పేర్కొన్నారు.

గత బుధవారం లుషాయి ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ఒక ప్రకటనచేస్తూ రుటీలు రైలు ప్రమాదాలు అద్భుత నాగాల సాయుధ దళాధిపతి జారీ చేసిన ఉత్తర్వులు ఫలితంగా సంభవించినవేనని తమకు అందిన సమాచారం వలన తెలుస్తున్నదని అన్నారు.

అజ్ఞాత నాగా నాయకులు యీ పాత్రలను ఖండించినప్పటికీ, సాయుధులపై వారికి అదుపు తప్పిపోయినట్లు స్పష్టంగా తెలుస్తున్నదని అస్సాం ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సమావేశం [illegible] రైలు పర్యవసానాలపై వ్యాఖ్యానించి అందుకు సంబంధించి భారత at the సమాచారం పంపి తమని had.